# ఇది నిజం

(అభ్యుదయ నాటికలు)

రచన:

దోనేపూడి రాజారావు



894.8272
RAJ

ci

1 AOUA105B136
AOUA105B136

# ఇది నిజం

(సెంటి మెంటల్ కామెడి)

రచన:

**దోనేపూడి రాజారావు**

DR. B.R. AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10796

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.
10796

వైట్ వరల్డు పబ్లిషర్సు

గంగానమ్మ పేట, తెనాలి 522 201

2

Edi Nizam

• By

Donepudi Raja Rao

First Edition
July 1980

894.8272
RAJ

Price :

Rs. 3—00

Printed at
Vijaya Art Press

Publishers :

White World Publishers
Ganganammapet
Tenali

for Copies
Navayuga Book Centre

Eluru Road, Vijayawada. 520 002

# ఇది నిజం

( నాటిక )

పాత్రలు :

మూర్తి –– భర్త, వయస్సు 35, టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ మానేజింగ్ డైరెక్టర్

రాణి –– భార్య, వయస్సు 30, ఎడ్యుకేటెడ్

3 దొంగలు –– ముగ్గురు టీన్ ఏజిలో ఉంటారు

రాములు –– సర్వెంట్, వయస్సు 40, నమ్మిన బంటు

స్థలం :– నగరప్రాంతం

సమయం :- సాయంత్రం ఐదు దాటిన తర్వాత

మానేజింగ్ డైరక్టర్ బంగళా, రాణి ఆఫీసులో ఉన్న భర్తకు ఫోను చేస్తుంది. సమయం సాయంత్రం ఆరుగంటలు.

రాణి :- (ఫోనుఎత్తి) హలో, హలో

ఆఫీసులో ఫోను (భర్త) :- హలో, హలో

రాణి :- నేను రాణి మాట్లాడుతున్నాను. నేను తిరిగివచ్చాను

ఫోను -: (ఆశ్చర్యంగా) రాణీ ! వచ్చావా ? గుడ్ గాడ్. రాణీ (వణికిపోతున్న స్వరంతో) నువ్వు ఇప్పుడు ఎక్కడినుంచి మాట్లాడుతున్నావు. ఇంతకు నువ్వు రాణివేనా ! నువ్వేనా అని

రాణి :- (ప్రశాంతంగా) అవును. నేనే ముమ్మాటికి నేనేనండి. మీరాణినే

ఫోను :- (వణుకుతున్న స్వరంతో) ఎక్కడనుంచి రాణీ. నిజంచెప్పు రాణీ ?

రాణి :- మన ఇంటి వద్దనుంచేనండి మన ఫోనులోనే మాట్లాడుతున్నాను

ఫోను :- ఇంటినుండా, గుడ్ గాడ్, నువ్వు ఇంటికి ఎలావచ్చావు. ఎవరు తీసుకువచ్చారు, ఏవిధంగా వచ్చావు?

రాణి :- నాకు నేనే స్వయంగా వచ్చాను. మన కారుకూడా డ్రైవ్ చేసుకు వచ్చాను.

ఫోను :- ఈజ్ ఇట్ ఫాక్టు. కలా ! నిజమా ! నేను నమ్మలేక పోతు న్నాను. గొంతు కేమో నీలాగానేఉంది

రాణి :- (ప్రశాంతిగా నవ్వుతూ) అబ్బబ్బ ఎన్నిసార్లు చెప్పాలండి నామీద నమ్మకంలేదా. అవునులే ఎందుకుంటుందిలే ! ఏం టాలా ఒణికి పోతున్నారు. పైమయినా ఆఫీసులో ఇంకా ఏంచేస్తున్నారు ?

ఫోను :- ఎమర్జెన్సీ లెటరు ఒకటుంటే డిక్టేట్ చేస్తున్నాను. ఈ లెటర్ ఇవాళ లండన్ పోస్టుచేయాలి. జస్టు ఎ మినిట్ వచ్చేస్తున్నాలే

రాణి :- డోన్ట్ హర్రీ, అంత తొందరేమి లేదులేండి. లెటర్ పంపించి తాపీగానే రండి. మళ్ళీ నన్నెవరో 'కిడ్నాప్' చేస్తారనే భయం మీ కక్కరలేదు

ఫోను :- నువ్వు వచ్చావన్నాక ఇక్కడ ఒక్క నిమిషం ఆగగలనా ! ఇదుగో క్షణంలో వచ్చి నీ ముందు వాల్తాను. వచ్చి నిన్నుచూసు కుంటేగాని మనసు కుదుటపడదు. ఈ ఐదు రోజులు నాకు ఐదు యుగాలుగా గడిచాయంటే నమ్మురాణి. ఈ ఐదు రోజులు నువ్వు ఎలాఉన్నావో ఎలాగడిపావో తలచుకుంటే గుండెగుభేలు మంటోంది కాళ్ళు వణికిపోతున్నాయి. (రాణి వింటూ నవ్వుకుంటుంది. ఫోనులో భయంగా) ఇంతకి నువ్వు ఒంటరిగాఉన్నావా! ఎవరన్నా నీవెనకుండి నీతో ఫోను చేయిస్తున్నారా! నాకు చాలా అనుమానంగా ఉంది. ఆ దొంగలు రివాల్వరు నీకు గురిపెట్టి భయపెట్టి బలవంత ముగా ఫోను చేయించటం లేదుగదా ! (కోపంగా) ఈ వెధవ కలకత్తాలో జీవితానికి సెక్యూరిటి లేకుండా పోయింది. దె ఆర్ బాస్టర్ట్స్. వాళ్ళంతా ఒక రెడీగాంగ్. ప్యూర్ నక్సలైట్స్. తెలిసిందా వీళ్ళను దయదలచకూడదు. నాచేతిలోనే గవర్నమెంటు ఉంటేనా

వీళ్ళని అక్కడి కక్కడే నిలువునా షూట్ చేసే వాడిని. రాణీ! ఆదృశ్యం ఇంకా నాకళ్ళలో ఇప్పుడే జరిగినట్లుగా కనిపిస్తోంది. నువ్వు తిరిగి క్షేమంగా వచ్చావంటే నాకు నమ్మకంగాలేదు. (ఈ డైలాగ్ అయిపోవడంతోనే స్టేజీమీద లైట్స్ ఆఫ్ అవుతాయి. వెంటనే వైట్‌కర్టెన్ మీద షాడ్ ప్లే ప్రారంభమవుతుంది. రాత్రి వేళ చీకట్లో మూర్తి, రాణి ఇద్దరు కారులో వెళుతుంటారు. ముగ్గురు గుండాలును కారుకు అడ్డంగా వచ్చి కారు ఆపుతారు. కారు డోర్ తెరచి ఇద్దరూ బయటికి వస్తారు

1-వ గూండా :- ఒక గూండా వెళ్ళి ఆమెకు కత్తి గురిచేసి ఊ ! ఆ ! అని అరచావా ! నీ ప్రాణాలు దక్కవు. ఒక ఏటికి రెండుముక్క లౌతావు. జాగ్రత్త. బి కేర్ (మూర్తివంక చూసి) ఎంత మొనగా డొచ్చి అయినా నిన్ను రక్షించలేడు, (భయంతో రాణి ఒణికి పోతుంది)

2-వ గూండా :- అరే వాణ్ణికూడా పట్టుకోరా! ఆ జంటిల్‌మన్ తప్పించుకు పోతాడేమే ? అయ్యగారి అవతారం చూస్తే అలాగేఉంది (మూడవ గూండా వెళ్ళి మూర్తిని పట్టుకుంటాడు. మూర్తి వణికి పోతుంటాడు)

మూర్తి :- నో, నో, ప్లీజ్ నన్ను కొట్టకండి. మీకేంకావాలో చెప్పండి ఇచ్చిపోతాను. ప్రాణాలు తియ్యకండి ప్లీజ్, (అంటు నమస్క రిస్తాడు)

ముగ్గురుగూండాలు :- (నవ్వూతూ) అరే బ్రదర్ ఇలాముట్టుకున్నామో లేదో ఈ అబ్బాయిగారు ఈ గవర్నమెంటు అయ్యగారు నిలువున నీరు నీరు అయిపోయాడు. ఇంకెక్కడికి పోతాడు

2-వ గూండా :- (నవ్వుతూ) అయ్యగారు ఇప్పుడు డబుల్ మార్చి త్రిబుల్ మార్చి కొట్టమన్నా కొట్టేటట్టుగా ఉన్నాడు (మూర్తివంక తిరిగి) ఏం బ్రదర్ (రాణి వంకచూపుతూ) ఈ పిట్టను ఎక్కడ కొట్టు

కొచ్చావు. (మూర్తి మాట్లాడకుండా తన వద్దనున్న పర్సు గడి యారం మొదలైన వస్తువులన్నీ వాళ్ళ చేతికిస్తాడు)

3-వ గూండా :- (వస్తువులు తీసుకుంటూ) ఈ డబ్బు దస్కంతో పాటు ఆపిల్లను, కారునుకూడా ఇచ్చిపో! భలే ఆడదాన్ని భలే కారును కాజేసావే? నువ్వే అనుభవిద్దా మనుకున్నావా ఫైవ్ డేస్ ఆఫ్టర్ ఫైవ్ డేస్ అనగా అయిదురోజుల తర్వాత ఇదే ప్లేసుకు విచ్చేసి తమ వస్తువులను స్వీకరించ వలసినదిగా కోరడమైనది. డు యూ అండర్‌స్టాండ్?

2-వ గూండా :- ఈ విషయం ఎవరికన్నా చెప్పావో — పోలీస్ రిపోర్టు ఇచ్చావో పేపర్లో ప్రకటించావో నీ వస్తువులు నీకు దక్కవు సరి గదా నీ లైఫ్ క్కూడా సెక్యూరిటి ఉండదు. మైండ్ ఇట్ బికేర్ మార్చ్ డబుల్ ట్రిబుల్ మార్చ్ (మూర్తి ఆదేశనిగా బ్రతుకు జీవుడా అని పరుగెడతాడు)

3-వ గూండా :- (అదిచూసి నవ్వుతూ) అరే వీడిని ఒలెంపిక్ కాంపి టీషన్స్‌కు పంపితే రన్నింగ్‌లో ఫస్టుప్రైజు తెచ్చేటట్లు ఉన్నాడ్రా బ్రదర్ (అంటూ ముగ్గురు కలసి ఆమెను కారులో ఎక్కించుకొని కారు స్పీడ్‌గా డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోతారు. షాడో ప్లే అయిపోతుంది రాణి ఫోనుదగ్గర ఇందాకటి మాదిరిగానే ఫోను చేస్తుంది. అనగా ఫస్టు సీను కంటిన్యూ అవుతున్న దన్నమాట)

రాణి :- హలో, హలో, ఏమిటి ఇందాకటినుంచి మాట్లాడటం లేదేమిటి. ఏంటి మీకు నేనువచ్చానంటే నమ్మకం కలగటంలేదా (మౌత్ పీసుకు చెయ్యి అడ్డంపెట్టి ఇంట్లోఉన్న ప్యూనును పిలుస్తూ) రాములూ, రాములూ! నువ్వన్నావచ్చి చెప్పరా అయ్యగారికి నేను చెపితే నమ్మడంలేదు. రా వచ్చి ఫోనుచేయి. కమాన్ (అంటూ నవ్వుతూ ఫోన్ రాములు చేతికిస్తుంది)

రాములు :- హలో, హలో, అయ్యగారు నేను రాముడ్ని మాట్లాడుతున్నాను సార్

ఫోను :- (వణుకుతూ) రాములూ, నువ్వురా ఎక్కడనుంచి మాట్లాడేది? నువ్వయినా నిజంచెప్పురా

రాములు :- ఇంటినుండే సార్ మన ఇంటినుండేసార్

ఫోను :- (తృప్తిగా) నువ్వే లేరా మాట్లాడేది నీగొంతుక నాకు నమ్మకమేలేరా ! అమ్మగారెక్కడుందిరా ?

రాములు :- ఇక్కడే సార్ మనింట్లోనే ఉన్నారు నాపక్కనే ఉన్నారు మీతో ఫోనులో మాట్లాడమని వారే చెపుతున్నారు నిజం సార్. అమ్మగారు ఇంటికివచ్చేసారు (రాణి రాములు వద్దనుంచి ఫోను అందుకుంటుంది)

రాణి :- (నవ్వుతూ) ఇప్పటికైనా మీకు నమ్మకం కుదిరిందా ఇక నేను నేనేనని నమ్ముతారా ! ఎక్కడో సినిమాల్లో చూసినట్లుగా నావెనక ఎవరో గూండాలుండి పిస్టల్ గురిపెట్టి నన్ను భయపెట్టినాతో ఫోను చేయిస్తున్నట్టుగా భయపడుతున్నారుగదూ నో, నో, డోన్ట్ ఫియర్

ఫోను :- (ధైర్యంగా) నాకు చచ్చినంత భయమేసింది రాణి, ఇక ధైర్యం వచ్చిందిలే వచ్చేస్తున్నా ఇంటికి వచ్చేస్తున్నా జస్టు ఎ మినిట్ (ఫోను మీద రిసీవర్ పెట్టిన చప్పుడు నవ్వుకుంటూ రాణికూడా ఫోనుపెట్టేసి 'హమ్మయ్య' అనుకుంటు వచ్చి కేన్ చైర్ లో కూర్చుంటుంది ఇంతలో రాములు టి తీసుకువస్తాడు)

రాణి :- ఇప్పుడు కాదులే వారిని రానీయ్. (రాములు ట్రే తీసుకు వెళతాడు. రాణి టీ పాయ్ మీద ఉన్న పేపర్సు తిరగేస్తూ ఉంటుంది. ఇంతలో మూర్తి సూటు వేసికొని బ్రీఫ్ కేస్ తో భయం భయంగా ప్రవేశిస్తాడు. సోఫాలోకి బ్రీఫ్ కేస్ విసిరి టై వదులు చేసుకుంటూ రాణి దగ్గరకు వస్తూ) మూర్తి (గట్టిగా) హారిబుల్

హారిబుల్ రెండో వాడికి చెప్పుకోడానికి ఆస్కారం లేకుండా చేసారా రాస్కెల్స్ (భయంగా దిక్కులు చూసి నెమ్మదిగా) ఒక సారి పోలీస్ స్టేషనుకు రిపోర్టు చేద్దామనే ఐడియా వచ్చింది. (మూర్తి రావడం చూచి రాములు బిస్కట్సు, టీ తీసుకువచ్చి టీపాయ్ మీద పెట్టివెళతాడు రాణి అవి అందుకొంటుంది. (వెళ్ళి పోతున్న ఫ్యాన్ వంకచూసి) అదంతా వీడికేమి చెప్పలేదుకదా ! ఏ పుట్టలో ఏపామున్నదో మళ్ళీ పోలీసురిపోర్ట్ ఇవ్వడం కూడా అంత "వైజ్‌స్టెప్" కాదనుకున్నాను. (కోపంగా కూర్చుంటూ) నో, నో, ఈ పోలీసు డిపార్ట్‌మెంటు వాళ్ళు మాత్రం తక్కువ వాళ్ళా "దే డోన్ట్ డూదెయిర్ డ్యూటీస్ ప్రొపర్లీ నాఏడేస్" మోరో వర్ ఐ పే ఆల్‌ది టాక్సేస్ బట్ దేరీజ్ నో సెక్యూరిటి ఫర్‌లైఫ్ (విప్పిన టై ప్రక్కనపడవేసి నెమ్మదిగా) పైగా ఈ పోలీసు వాళ్ళను మాత్రం నమ్మేదెవరు రాణి (ఆమె ప్రశాంతంగా వింటూ ఉంటుంది) వీళ్ళేసరిగా ఉంటే ఆ గూండాలకు అంత ధైర్యం ఎక్కడనుంచి వస్తుంది. అది వీళ్ళిచ్చినదే పైగా ఇంకొకటి పోలీసు రిపోర్టు ఇచ్చాననిగానీ పేపర్లో ప్రకటించానని గాని వాళ్ళకు తెలిస్తే వాళ్ళు పైరయిపోయి నీ ప్రాణాలకు ముప్పు తీసుకురావచ్చు. పైగా రిపోర్టు ఇవ్వనని వాళ్ళకు మాటయిచ్చాను. (రాణి వింటూ బిస్కట్సు ప్లేటు మూర్తి కందిస్తుంది. మూర్తి తీసుకుంటాడు. తానుకూడా ఒక్కొక్కటి తీసుకుంటూ)

రాణి :- (ప్రశాంతంగా) వాళ్ళు రోజు పేపర్లు చూసేవాళ్ళు

మూర్తి :- (తింటూనే) ఐ సీ అయితే నేననుకున్నది కరక్టే, వాళ్ళా ప్రతీదీ వాచ్‌చేస్తు న్నారన్నమాటా. రాణీ, ఈ ఐదు రోజులు నేను నరకం అనుభవించానంటే నమ్ము అటేమో వాళ్ళ భయం ఇటేమో నిన్నువదలి ఉండలేని భయం నీకోసం వింత చేద్దామనుకున్నా

సికోసమని వాళ్ళకు నాపొటెటిన్షాయలిటీ నంతా చంపుకున్నాను. ఏదన్నా పాజిటివ్‌గా చేద్దామనుకుంటే నేనా వంటరివాణ్ని వాళ్ళెంతమంది గ్యాంగు ఉన్నారో అంచనా వెయ్యలేక పోయాను.

రాణి :- (ప్రశాంతంగా) నో, నో, దె యార్ త్రీ ఓన్లీ నో గాంగ్ ఎటాల్ ఆ ముగ్గురు ముప్ఫయిమందికి జవాబిస్తారు. అంత టెర్రర్ మళ్లీ అంతలోనే అంత పీటిబుల్ అవుతారు. ఎంత హ్యాపిగా పాడతారు (ఆమె అనుభవాలు ఉషారుగా చెప్తూఉంటే మూర్తి గడగడా వణికి పోతుంటాడు. బిస్కట్ తినలేకపోతాడు) ఏమిటి అలా భయం భయంగా తింటున్నారు. ఈ మధ్య తిండికూడా మానేసారా! ఏం? సగం అయిపోయారు. బాగానేఉంది. బాగానేఉంది. తీసుకోండి. తీసుకోండి. (అంటూ అందిస్తుంది. మూర్తి చెమట పట్టిన ముఖం తుడుచుకుంటూ)

మూర్తి :- ఇట్స్ ఎనఫ్, ఇట్స్ ఎనఫ్ నో మోర్ (అంటూ లేచి సోఫాలో కూర్చొని సిగరెట్ కాలుస్తు ఉంటాడు. రాణిలోని స్థిరత్వం, ప్రశాంతత చూచి అనుమాన పడతాడు. ఆశ్చర్యపోతాడు ఆమెను ఏదో అడగబోతాడు కాని అడగలేదు. కొన్ని క్షణాలు మదనపడ్డాక)

మూర్తి :- రాణీ, ఇంతకీ ఆ గూండాలు ముగ్గురే నంటావు.

రాణి :- ముగ్గురే పైగావాళ్లు ప్రొఫెషనల్ గూండాలు కాదు.

మూర్తి:- అయితే వాళ్లు ఎవరయివుంటారు? వాళ్ల మోటివ్ ఏమయి వుంటుంది. మరి నిన్నెత్తుకువెళ్లి ఐదు రోజులు ఉంచుకొని తిరిగి భద్రంగాకారుతోసహా పంపించి వెళ్లారంటే వాళ్ళ నేమనుకోవాలి? ఐ కాన్ట్ అండర్‌స్టాండ్.

రాణి :- (నవ్వుతూ) మీరేం ఊహించారు?

మూర్తి :- నేనా! వాళ్లు ఓ లక్షకు ప్లాన్‌వేసి లక్ష చెల్లించి నిన్ను విడిపించుకువెళ్ళమని ఫోనుచేస్తారని ఆశించాను. రాత్రింబవళ్లు ఫోను దగ్గరకూర్చొని ఎదురుచూశాను.

రాణి :- (వ్యంగ్యంగా) అయితే మీరు బ్యాంకునుండి పదులు ఐదులురూపాయల కట్టలు డ్రా చేసి దగ్గరే పెట్టుకున్నారన్నమాట. ఆ కట్టలు వాళ్ళ చేతిలో పెట్టి నన్ను విడిపించి బ్రతికి బయటపడే వారన్నమాట. ఆ నోట్లకు ఏవేవో గుర్తులుపెట్టి, ఆనోట్ల ఆచూకి పోలీసు డిపార్టుమెంటుకిచ్చితిరిగి వాళ్ళను పట్టించి, పగతీర్చు కొందామనుకొన్నారన్నమాట. "టూ బరడ్స్ ఎట్ వన్‌షాట్" (వ్యంగ్యంగా) వెరీ గుడ్ వెరీ గుడ్ ఎక్సలెంట్.

మూర్తి :- (భయపడుతూ) ఆఁ ! ఆఁ! నీ కెవరు చెప్పారు రాణీ? నేను బ్యాంకునుంచి కట్టలు తెచ్చి గుర్తులుపెట్టానని ఎవరు చెప్పారు రాణి ?

రాణి :- ఇంతకు మీరలా చేశారా లేదా !

మూర్తి :- చేశాను. నీవే నా సర్వస్వం అని ఆ ఏర్పాట్లన్నీ నీకోసంచేశాను. నీకోసం నాకు డబ్బొకలెఖ్ఖా. ఎంత డబ్బైనా మారుస్తాను. ఆఫూల్స్‌ని అలా ఊరికే వదిలి వేస్తానా ! (ఆ మాటలు విని రాణి నవ్వుతుంది.) నా కిది జీవన్మరణాల సమస్యగాఉంటే నీ కంత నవ్వుగా ఉందన్నమాట.

రాణి :- మీ కంత జీవన్మరణాల సమస్య కాబట్టేనా ఈ నాలుగు గోడల మధ్య కదలకుండా కూర్చున్నారు. నే నక్కడేమో కత్తుల మధ్య కటకటాల వెనక క్షణక్షణం ఒక గండంగా బ్రతికాను. మీ మాటలు చూస్తుంటే నాకు 'పెర్రి మాసన్' కథలు గుర్తుకు వస్తున్నాయి. ఇదంతా మీకు తమాషాగాఉంది. (కోపంగా)

మూర్తి :- నో, నో, డోన్ట్ మిస్ అండర్‌స్టాండ్‌మీ రాణి. నన్ను అపార్థం చేసుకోకు.

రాణి :- (కోపంగా) చాలు, చాలు ఇక మీ నాటకం నాకు చెప్పకండి. అంతా నా కర్థమవుతుంది.

మూర్తి :- రాణీ, రాణీ. హానెస్ట్‌గా చెపుతుంటే నాటక మనుకుంటున్నావా! ఈ ఐదు రోజులు తిన్నానో, లేదో ఎంత బాధపడ్డానో, అదంతా దేవుడికి తెలుసు. ఏ యాక్షన్ తీసుకుంటే ఏ మొస్తుందో అందులో నీకు సేఫ్టీ ఉందో లేదో అందుకనే రాష్ యాక్షన్ తీసుకోలేదు. బిలీవ్ మీ, బిలీవ్ మీ. నేను ఎంతదూరం ఆలోచించినా నీ సేఫ్టీ మాటే కనిపించేది కాదు. ఇంట్లోఉన్నా ఆఫీసులో ఉన్నా ఎవడో గూఁడా ఒకడు వెన్నంటి పీకుతున్నట్లు క్షణక్షణం భయపడ్డాను. (కొంచెం ఆగి ఆవేశంగా) ఇంతకీ వాళ్ళసలు నిన్ను ఎందుకు ఎత్తుకువెళ్ళినట్లు ? వాళ్ళ మోటివ్ ఏమయివుంటుంది.

రాణి :- (కోపంగా) ఇంతకీ చివరకు మీరు వాళ్ళను ఏమనిఅర్థంచేసుకున్నారు ?

మూర్తి :- నేనా! వాళ్ళు దీన్ని ఒక డిటెక్టివ్ స్టోరీలాగా నడుపుతారనుకొన్నాను. వాళ్ళేదో కొంత 'రాన్‌సమ్' అడుగుతారని, నే నెప్పటికప్పుడు రడీగా ఉన్నాను. ఎన్నాళ్ళు చూసినా ఫోనులేదు. లెటర్ లేదు. ఇంతకీ నీవు బ్రతికున్నావో లేదో తెలియదు. చివరకు నిన్ను డబ్బాశతోకూడా ఎత్తికెళ్ళినట్లు అర్థంకాలేదు. లేక ఏదైనా నామీద వ్యక్తిగతమైన గ్రడ్జ్ ఉండి అలా చేసారేమో అనుకుంటే వాళ్ళకూ నాకు అలాంటిదేమిలేదు. లేక ఇదేమన్నా ప్రాక్టికల్ జోకా అనికూడా కొంతసేపాలోచించాను. నువ్వేదో నేనేమి చెయ్యకుండా చేతులు ముందేసుకు కూర్చున్నానను కొంటున్నావు. నీకోసం అన్నిరకాలుగా ఆలోచిస్తున్నాను రాణీ? ఇంతలో నువ్వు ఫోను చెయ్యనే చేశావు. ఇంతకు వాళ్ళను నువ్వేమంటావు?

రాణి :- (ప్రశాంతంగా నవ్వుతూ) ఈ రోజుల్లో పరాయిభార్యలను ఎంత సులువుగా, ఎంత ఈజీగా ఎత్తుకు పోవచ్చుననే మోటివ్‌తో వాళ్ళలా చేసికూడా ఉండొచ్చు.

మూర్తి :- రాణీ ! భర్తలను మరంత హీనంగా లెక్కవేయకు.

రాణి:- కాకపోతే మరేమిటి ? కన పడ్డంలా వాళ్లు నన్ను అంతసులభం గానే ఎత్తుకు వెళ్ళగలిగారు. కాదని మీరేమన్నా ఎదురు తిరిగారా! మహా వేస్తే మిమ్మల్ని రెండు దెబ్బలువేసి కారు వేసుకు పోయే వారు. మీ రసలు ప్రతిఘటిస్తేగా, పోరాడితేగా ?

మూర్తి :- (బ్రతిమాలుతూ) రాణీ ! ఆ క్షణంలో నా కేమీ పాలు పోలేదు. నన్నపార్థం చేసుకోకు. ఇంతకీ వాళ్లాశించిందేమిటి ?

రాణి :- (కోపంగా) వాళ్ళ కొక ఐడియా, ప్లాను అంటూ ఏమీలేదు. కొత్త కారు చూడగానే వాళ్ళకి కారుమీద మోజుపోయింది. మహా అడి గితే కారుతోపాటు పెట్రోలు పైకం కొంత అడిగేవారు.

మూర్తి :- ఈజ్ ఇట్ ?

రాణి :- యస్ ఓన్లీ ఫర్ జాల్లీ రైడ్

మూర్తి :- వండర్‌గా ఉందే

రాణి :- నిజం చెపుతున్నాను. ఆ ముగ్గురు యువకులు మధ్యతరగతికి చెందిన మంచి కుటుంబీకులు. బాగా చదువుకున్న వాళ్ళు. అంతా గ్రాడ్యుయెట్స్. అందులో ఒకతను ఇంజనీరింగ్ పాసయి నాలు గేళ్ళుగా నిరుద్యోగం అనుభవించి కష్టపడి చదువు చెప్పించిన తల్లి దండ్రుల ముహం చూడలేక వీధిపాలై చివరికి గత్యంతరం లేక ఇలా తయారయ్యాడు. ఎన్నాళ్ళకు వాళ్ళ కోర్కెలు తీరలేదు. ఎంత ఎదురుచూచిన అవకాశాలు అందు బాటులోకి రాలేదు. ఈ లోకంలో కనిపిస్తున్న భోగ భాగ్యాలు ఎంత సేపు వాళ్ళు దూరం నుంచి చూడటం తప్పితే దగ్గరపడి అనుభవించే హక్కు వాళ్ళకు చేజిక్కలేదు. సమాజంలో న్యాయా న్యాయా లనే నీతి బంధకాలు వాళ్ళ మనసులు బంధించి పెట్టడంతో ప్రభుత్వ శాసనం వాళ్ళను

భయపెట్టడంతో వాళ్ళ అవకాశాలన్నీ మనం స్వేచ్ఛగా వాడు కున్నాం. నిరాటంకంగా అనుభవించాం. ఈనాడు వాళ్ల కళ్లు తెరవడంతో శాసనం పట్టు తప్పిపోయింది. వాళ్ళు మనసులు విప్పి బంధనాలు తెంచుకొని కావాలన్నది ఎదురు తిరిగి లాక్కుంటు న్నారు. (కొంచెం ఆగి) ఈ ఐదు రోజులకు ముందు నేనూ అలాగే మీమాదిరిగా అనుకొనేదాన్ని. ఈ ఇన్సిడెంటుతో విష యము బయట పడింది. ఇంతకాలం మనం నిద్రపోతున్న అగ్ని పర్వతం మీద ఇళ్ళు కట్టుకొని ఏ ప్రమాదం లేకుండా సురక్షి తంగా ఉన్నామను కొని తృప్తిపడ్డాం. పిచ్చివాళ్ళం. నిద్రిస్తున్న ఆ అగ్నిపర్వతం ఇప్పుడు సెగలు కక్కుతూ ఇలా మనని కబ ళిస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఈ ఐదు రోజులలో కాలం ఎంతగా మారిపోయింది. ఐదు రోజులక్రితం భార్యా భర్తలుగా ఉన్న మనం నేడు నేను నేనే, మీరు మీరే అయిపోయాము. ఈ ఇన్సిడెంటుతో మనం పరమ పవిత్రమనుకొనే దాంపత్య బంధం తెగి తుంపులయిపోయింది. ఈ నాటితో రుణం తీరిపోయింది. మనం పదిలంగా అల్లుకొన్న వివాహవిధి, వేదమంత్రాలు, వగైరాలు అర్థం లేని వట్టి ఆడంబరాలని ఈ దెబ్బతో తేలిపోయింది. స్వార్థం కొద్ది కావాలని అలంకరించుకున్న సౌందర్యం కాస్తా పుల్లతగిలో వేలుతగిలో చెరిగిపోయింది. ఆస్తిపాస్తులు స్వార్థం కొద్దీ ఆశకొద్దీ మనిషిని మించి ప్రోగుచేసుకోవడంతో ఇలాటి నిప్పే అక్కడెక్కడో అస్తుల అంటుకొని మనని చుట్టుముట్టి క్రమ్మివేయడంతో మనం ఊపిరి సలపక ప్రాణరక్షణకోసం బజారున పడుతున్నాం. అవాస్తక వికమైన వాటిని వాస్తవాలని భ్రమపడి మనం ఒకరి నొకరం మోసగించుకుంటున్నాము. కాదం టారా! ఏమంటారు మూర్తిగారూ ?

మూర్తి :- (ప్లేటుమార్చి) రాణీ నువ్వు చాలా అలసిపోయావు. కాస్త విశ్రాంతి తీసుకో.

రాణి :- (నవ్వుతూ) ఇంతకూ నేను చెప్పేది మీకు వినాలనిలేదు. అసలు వాళ్ళు నన్ను ఎందుకు ఎత్తుకుపోయారో ఏం చేసారో చెప్పొద్దంటారా?

మూర్తి :- నో, నో. నాట్ నౌ ముందు మీల్సు తీసుకుందాము. (అంటూ డైనింగు రూమ్‌కు వెళదామన్నట్లుగా లేస్తాడు.)

రాణి :- (మూర్తిని చేయిపట్టుకొని కూర్చోబెడుతున్నా నో, నో. ముందు మీరు అదంతా వినాలి, జరిగినదంతా వినాలి. మీకు పరిచయం చేయడానికనే వాళ్ళను ఈ రాత్రి ఇక్కడకు డిన్నరుకు పిల్చాను. వాళ్ళు వచ్చేలోగా జరిగినకథ చెప్పుకుందాం.

మూర్తి :- (ఆశ్చర్యంగా) వాట్ వాట్ డు యు సే భోజనానికి పిల్చావా? ఎవరిని?

రాణి :- ఇంకెవరిని, ఆ ముగ్గురుని. మీచేత డబుల్‌మార్చి చేయించారే వాళ్ళను, నన్నెత్తుకుపోయారే వాళ్ళనే.

మూర్తి :- (కోపంగా గంతులువేస్తూ) నో, నో, నీ కేమైనా

రాణి :- నా కేమీ మతిపోలేదు. ఎందు కలా ఆవేశ పడతారు. కాస్త శాంతించండి.

మూర్తి :- (కోపంతో మీద మీదకు వస్తూ) వాట్ డు యూ మీన్. ఇంకా శాంతించటమా ఆ బాస్టర్డ్స్ స్కౌండ్రల్స్ వాళ్ళను వాళ్లను నేను వదలిపెడతానా - షూట్ చెయ్యను ఉరితియ్యను-ఊరుకొంటానా? రాస్కేల్స్ ఈ దెబ్బతో వాళ్ళ గుండాయిజం పాతిపెట్టాను. (విలన్ నవ్వు నవ్వుతూ) నా ఇంట్లో డిన్నర్ చేయడం ఆ స్కౌండ్రల్స్ మెక్కడానికి రావడవమునా. హ. హ, (నవ్వి) నౌ ఐ అండర్‌స్టాండ్ ఏ గ్రేట్ ఐడియా యూ ఆర్ ఏ గ్రేట్ వన్ రాణీ.

శెభాష్ రాణీ శెభాష్ రాణీ (అంటూ పరుగెత్తుకొని వెళ్ళి ఫోను ఎత్తుతాడు. రాణి పరుగెత్తుకొనివచ్చి కోపంగా మూర్తి చేతిలోని ఫోను లాక్కుంటుంది)

రాణి :- (ఆవేశంగా) ఇదేంపని వాటీజ్ దిస్ (వణికి పోతుంటుంది ఫోను లాక్కుంటుంది)

మూర్తి :- (నిశ్చేష్టుడై ఆమె ముఖం వంకచూస్తూ) పోలీస్‌స్టేషన్‌కు ఫోను చేస్తాను. టు టవున్ పోలీస్‌స్టేషన్ యస్, ఐ మనకి తెలుసుగా, కమల్ ఘోష్ గుర్తులేదూ ? ఆనాడు పార్టీఇచ్చాడే ? డోన్ట్ గెట్ నెర్వస్ రాణీ (అంటూ ఆమె రెండు భుజాలు పట్టుకొని) ఇప్పుడు నువ్వు భయపడాలిసిన పనిలేదు. ఏదీ ఆ ఫోను ఇలాఇవ్వు. యస్. ఐ ని పిలవగానే ఫోర్సుతో శెకండ్సులో వచ్చి ఆ రాస్కెల్స్‌ని క్షణంలో అరెస్ట్ చేస్తాడు. వాళ్ళకు బుద్ధిచెప్పనూ నా సామిరంగా వాళ్లు జన్మలో ఇక ఇలాంటి పనులు చెయ్యరు. డోన్ట్ డిలే రాణీ. గివ్, మీ ఫోన్.

రాణి :- (వ్యంగ్యంగా ఫోను ఇస్తూ) ఆ యస్. ఐ గారికి ఫలానా గూండాలు నా భార్యను ఎత్తుకుపోయారు ఆ గూండాలను నాభార్య డిన్నరకు పిల్చింది — తమరు కాస్త కనికరించి తమ సైన్యంతో విచ్చేసి వాళ్ళను అరెస్టు చేయవలసిందని మీరు అభ్యర్థిస్తారు గదూ ! ........

మూర్తి :- (మధ్యలోనే ఆశ్చర్యంగా) రాణీ, ఇంతకూ వాళ్ళని డిన్నరుకు స్వయంగా పిల్చావన్నమాట.

రాణి :- (వినిపించుకోకుండా) మీ యస్. ఐ గారేమో సైన్యంతో పరుగు పరుగునా ప్రవేశిస్తారు. అయన మిమ్మల్ని ఈ గుండాలు ఎక్కడ దొరికారని అడుగుతారు — ఈ గూండాలు నా ప్రత్యక్షంలోనే నా భార్యను దొంగిలించారని సమాధానం చెపుతారు. అయన

గారేమో ఆశ్చర్యపోయి మీరేమీ వాళ్ళను ఎదుర్కోలేదాని ఎదురు అడగడం. మీ రేమో వాళ్లేదో దబ్బడిగారని. ఇచ్చానని చెప్పడం, ఆ తర్వాత భార్యనుకూడా అడిగారని అదీ ఇచ్చేసానని మీరు సమాధానం చెపుతారు. ఓహ్ చాలా బావుంటుంది. అదేగా మీరు చెయ్యబొయ్యేది. (ఆమాటలకు మూర్తి అవమానపడి ఫోను పెట్టేస్తాడు)

మూర్తి :- (బాధగా) రాణీ – రాణీ

రాణి :- (ప్రశాంతంగా వినిపించుకోకుండా) ఆ తర్వాత గూండాలేమో మిమ్మల్ని డబుల్ మార్చి త్రిబుల్ మార్చి చెయ్యమన్నారని మార్చింగ్‌చేసి ఇంటికి పరుగెత్తుకొచ్చానని చెపుతారు అంతేగా ?

మూర్తి :- (బాధగా) చాలు చాలు స్టాపిట్, ప్లీజ్ స్టాపిట్ (అంటూ పిచ్చి వాడిలా రాణి నోరుమూస్తాడు. రాణి అడ్డు చెప్పదు. మూర్తి మళ్ళా గొంతునొక్కి సోఫాలోకి నెట్టెస్తాడు (పిచ్చిగా తన జుట్టు తను పీక్కుంటూ) రాణీ ఎక్స్క్యూజ్‌మీ నన్ను క్షమించు. అదృశ్యం మళ్ళీ మళ్ళీ గుర్తుచేసి నన్ను అవమానపరచకు. నేను పిరికివాణ్ణి. ఐ యామ్ కవర్డ్. జీవితంలో నేను ఇంతవరకూ అవమాన పడలేదు. దెబ్బతినలేదు జీవితంలో ఒకడ్ని అవమానపరచి కూడా ఎరుగను నేను జీవితంలో పారిపోవడమే తెలుసుకొన్నాను. పిరికివాణ్ని కవర్డ్ - కవర్డ్ (అంటూ రెండు చేతులతో ముఖం కప్పుకొని బాధపడతాడు. అదిచూచి రాణి జాలిగా కంటతడి పెట్టుంది. లేచి వచ్చి మూర్తిని తన హృదయానికి హత్తుకొని ఓదారుస్తుంది)

రాణి :- (ఓదారుస్తూ) బాధపడకండి. ఎందుకలా మరీ ఇదయిపోతారు. (ఓదార్పుతో మూర్తికి ప్రాణం వస్తుంది ఆమె స్పర్శతో మూర్తి కామోద్రిక్తు డవుతాడు. ఆమెను తీసుకొనిపోయి సోఫామీద కూర్చోబెడతాడు. ఆమెకు దగ్గరగా కూర్చొని బరువుగా శ్వాస పీలుస్తాడు. రాణికూడా తృప్తిగా శ్వాసవదుల్తుంది. మూర్తి ఆనందంతో సిగరెట్టు ముట్టించుకొంటాడు.)

మూర్తి :- (ధైర్యంగా) రాణీ ! నే నేమి చపటను కాను. పిరికివాణ్ణి కాను (చేతులో చెయ్యివేసి) ప్రామిస్ చేసి చెపుతున్నా, ఇక నిన్ను ఎన్నటికి విడువను. ఐ నెవర్ లీవ్ యూ. ఆ బ్రహ్మకూడా మనను వేరు చేయలేడు. ఫ్రం టుడే అనగా ఈరోజు నుండి నంటు నేర్చుకొని ఆ సోకాల్డ్ బాస్టర్స్‌ని వాళ్ళ తాతల్ని కూడా పీఠీ మన్ను చేయిస్తాను. జంపుమీద జంపుచేసి చిత్తుచిత్తుగా ఓడిస్తాను. ముక్కు మొఖం ముక్కలు ముక్కలు చేసి మెడలు విరిచేస్తాను. పర్మనెంటు డామేజి, ఏమనుకొన్నావో నేనంటే డోన్ట్ ఫియర్ (అంటూ హుషారుగా ఆమెమీదకు ఒరుగుతాడు)

రాణి :- (వెనక్కు తగ్గి వ్యంగంగా) ఇవాళ మీకు చాలాతృప్తిగా ఉంది కదూ ! యు ఆర్ వెరీ హాపీ టుడే.

మూర్తి :- వై నాట్ ఎందుక్కాదు నువ్వువచ్చావుకదూ ! కని విని ఎరుగ నంతటి తృప్తి సంతోషం. ఐ హావ్ నెవర్ యన్‌జాయ్‌డ్

రాణి :- (నవ్వుతూ) ఐ యామ్ ఆల్ సో వేరీ హాపీ టుడే. ఇవాళ నేనూ హద్దు మీరే ప్రవర్తించాను గదూ !

మూర్తి :- నో, నో. నథింగ్ ఈజ్ ఎక్సెస్ (అదివిని ఆమె ఇంకా నవ్వుతూ ఉంటుంది) ఎందు కలా పిచ్చిగా నవ్వుతావు వై డు యూ లాఫ్ ఎట్ మి.

రాణి :- (నవ్వుతూ) ఇవాళ ఒక కొత్త ప్రాబ్లమ్ ప్రవేశపెటుతున్నా, దట్ ప్రాబ్లమ్ – మన కొక చైల్డు కావాలి. (అంతలోనే సీరి యస్ గా) నిజం. రియల్లీ ముమ్మాటికి నిజం, ఈ రూట్‌లెస్ జీవితం ఎన్నాళ్ళని గడుపుతాము ? మన కొక మంచి బిడ్డ కావాలి. ఈ సంసారానికి ఒక బిడ్డ చాలా అవసరం. ఉయ్ నీడ్ ఎ చైల్డ్. ఈ విషయాన్ని ఇంతకాలం అషామాషిగా త్రోసిపుచ్చాం మీరు కావాలన్నప్పుడు నేను కాదన్నాను. నేను కావాలన్నప్పుడు

మీరూ కాదన్నారు. ఈ ఐదురోజులు నేను తిరగ బోర్లవేసి ఎంత ఎంతగానో ఆలోచించాను, అనంతంగా ఆలోచించాను. ఇంతవరకు మనము గాలిలో విహరిస్తూనే వచ్చాము మూర్తిగారూ ! మనం నేలమీద నిలబడటానికి నిరాకరించి ప్రతి అడుగు వెనక్కేవేసి ఎలాంటి గడ్డుపరిస్థితిని ఎదుర్కోలేకపోయాము. మనం బ్రతికిన దంతా ఇదంతా ముందడుగే అంటారా మూర్తి గారూ! (మూర్తి తెల్లమొహం వేసి మాట్లాడకుండా తలవంచుకుంటాడు) మాట్లాడ రేం రేపు మనబిడ్డను ఎలాతయారు చేసుకోవాలో అదీ చెపుతాను వినండి. బాల్యం నుండి వాడి కాళ్ళు నేలమీద నిలదొక్కుకొనేట్లు చూడాలి. అప్పుడు గాని వాడికి అసలైన ధైర్యంరాదు. ఎలాంటి ఉపద్రవాన్నయినా ఎదుర్కోగలడు. (ఆపు టకు మూర్తికి ఉత్సాహం వస్తుంది.)

మూర్తి :- (ఉత్సాహంగా) అయితే మన బిడ్డకు బాల్యంనుండి జూడో ఫైట్ నేర్పేస్తాను ఇంతకీ మగబిడ్డే పుడతాడంటావా !

రాణి :- (నవ్వి) ఆడపిల్లయితే మాత్రం యూనిసెక్స్ అసలు మన విద్యావిధానమే మారిపోవాలి. దైవబలాన్ని మించిన ఆత్మబలాన్ని నూరిపోయాలి. అన్యాయం అక్రమాల ఎదుట నిలబడి పోరాడగల పులిగా అప్పుడే తయారుచెయ్యాలి. (మూర్తి నవ్వు కొంటాడు) మూర్తిగారూ : అప్పుడే నవ్వకండి మన బిడ్డ మనలో ఎవరిలా ఉంటే బాగుంటుందంటారు.

మూర్తి :- (సంతోషంగా సిగరెట్టు ముట్టిస్తూ) యూటికీమ ఎవరిలా ఉండా లంటావు. ఆ ఛాయిస్ నీకే వదిలేస్తున్నా.

రాణి :- అతడు నాలా ఉంటేనే బాగుంటుంది.

మూర్తి :- గుడ్. గుడ్, వెరీగుడ్ నాదీ అదే అయిడియా నాలాంటి వాడయితే మాత్రమే నేను మాత్రం తక్కువ అందంగా

ఉన్నానా. అఫ్‌కోర్స్ యు ఆర్ రియల్లీ వెరీబ్యూటిఫుల్ (అంటూ ఆమె చేతిని తన హృదయానికి హత్తుకొని పులకరించిపోతాడు. మూ ర్తి ఆమెమీద ఒరిగిపోతాడు. రాణి అతనిని వారిస్తు వెనక్కి జరుగుతుంది)

రాణి :- నాట్ నౌ (అంటూ వెనక్కి జరుగుతుంది)

మూ ర్తి :- (వెంటపడుతూ) ప్లీజ్ ప్లీజ్ జస్ట్ ఎ మినిట్

రాణి :- నో, నో. మీతో ముందు కొన్ని విషయాలు మాట్లాడాలి సీరియస్ మాటర్స్ (ఆమె మాటలు పట్టించుకోకుండా ప్లీజ్ ప్లీజ్ అంటు వెంబడిస్తాడు) అబ్బ ఏవిటండీ మరీ చిన్నపిల్లలా.

మూ ర్తి :- ఆగు ఏమిటలా పారిపోతావు (అంటూ గట్టిగా పట్టుకుంటాడు రాణి మూ ర్తిని గట్టిగా నెడుతుంది. ఆ వూపుకు మూ ర్తి దూరంగా పడిపోయి ధన్‌మంటూ నేలకరుచుకొంటాడు. రాణి ఒక విలన్ నుండి తప్పించుకొని బయట పడ్డట్లుగా దడతో దూరంగాపోయి గోడనానుకొని రొప్పుతుంది. మూ ర్తి మోకాళ్ళకు దెబ్బ తగుల్తుంది. దెబ్బచూచుకొని బాధపడుతు రాణివంక ఆశ్చర్యంగా తదేకంగా మిరమిరగా కోపంగా చూస్తూ ఉంటాడు. ఆమె భయం భయంగా రొప్పుతూ ఉంటుంది. ఇంతలో లైటు ఆఫ్ అవుతూనే షాడో ప్లే బిగినవుతుంది. రాణి అదేవిధంగా రొప్పుతూ గోడనానుకొని ఒణికిపోతూ ఉంటుంది మూ ర్తి స్థానంలో ఒకటవ గూండా దెబ్బలు తిని సవరించుకుంటూ ఆమెవంక కోపంగాను ఆశ్చర్యంగాను చూస్తూఉంటాడు. రెండవ మూడవ గూండాలు కూడా రంగంమీదే ఉంటారు. వాళ్ల పకాపకా నవ్వుతుంటారు)

2-వ గూండా :- (ఒకటవ గూండాతో) ఏం మొగాడివిరా ఒక్క తోపుతోనేపోయి నేలకు కరుచుకొన్నావు. చిత్తయిపోయావు. నీకీ మదన ఎక్కడ దొరికిందిరా బ్రదర్.

3-వ గూండా :- భలే అవదిలే మాగట్టిది ఏం నాన్నా పర్మనెంటు డామే జయ్యావా ఏం. పాపం పసివాడు ఎంత దెబ్బతిన్నాడ్రా.

1-వ గూండా :- (ఆమె వంక కోపంగాచూస్తూ) ఆట్టే వాక్కండిరా. ఈ పార్టీని దారికి తీసుకురాకుండా ఒదిలిపెడతానా ! వీడెవడను కొను కొన్నావురా పులి (అంటూ మీసం మెలివేస్తాడు) ఎగతాళిచేసి ఏడ్చారుగాని ముందుపోయి ఆపార్టీని తీసికొచ్చి బల్లమీద పడే యండి. మంచిచెడ్డా చూడండి. భయపడని కాదురా ! బుజ్జగించి లాలించి వశపర్చుకోవాలిరో ! (రెండు మూడు గూండాలు వెళ్ళి రాణిని పట్టుకుంటారు. రాణి భయంతో ఒణికిపోతుంది)

2-వ గూండా :- పద తప్పించుకుందామనా వేషాలేస్తున్నావ్. అవేమి మా గురువుదగ్గర సాగవు. ఈ రాత్రికి మా గురువుతో గడిపేయ్. తప్పదు ఊం దోస్టడిలే (రాణి వణికిపోతూఉంటుంది)

3-వ గూండా :- (రాణి బుగ్గమీద చిటికేస్తు తృప్తిగా శ్వాసపీల్చి) మా ఘాటుగా సెంటుపూసిందిరా బ్రదర్ నిజం నామాట వట్టిదయితే వచ్చి వాసనచూడరా బ్రదర్.

రాణి :- (వణికిపోతూ) మీకు పుణ్యముంటుంది నన్ను ఒదిలిపెట్టండి. మీకు ఎంత డబ్బుకావాలో చెప్పండి ఇచ్చేస్తాను. ప్లీజ్.

3-వ గూండా :- (నవ్వుతూ) ఏయ్‌పిల్లా మాకు డబ్బుకాదు ఈపిల్లేకావాలి. (కామోద్రేకంతో రెండు మూడు గూండాలు లాకొచ్చి బల్లమీద పడవేస్తారు. రాణి వారిని గిచ్చుతు కరుస్తూ తోసేస్తూ విడిలించు కొని పారిపోతుంటుంది. వాళ్ళా వెంబడిస్తూ కాళ్ళమీద తంతారు ఆమె పడిపోతుంది. వాళ్ళా ఆమెమీద విరుచుకుపడ్తారు. ఆమె తల జుట్టు పట్టుకొని వాళ్ళు కసితీరాకొట్టు తుంటారు)

1-వ వాడు :- (గంభీరంగా) ఓరే పిల్లవెధవల్లారా పార్టీని కొట్టకండిరా పదిలంగా పట్టుకొచ్చి బల్లమీద పడేయండిరా (వాళ్ళు ఆమెను పట్టుకువస్తుంటారు. ఆమెరాక్షసిలా వాళ్ళను రక్కుతూ ఉంటుంది.)

1-వ గూండా :- ఇంకా పార్టీకి పొగరు తగ్గలేదురా బ్రదర్ ఏంస్టంట్! ఏంస్టంట్. ఓహో స్టంట్ క్వీన్ నాడియా (కోపంగా) విరగదీసికట్టి పడేయండి ఎక్కడికిపోతుందో చూస్తాను. (ఆమెను బలవంతంగా తీసుకువచ్చి బల్లమీదపడేసి పైనపడతారు)

రాణి :- బ్లడీపీపుల్ బ్లడీ రేపర్స్ (విదిలించుకొంటూ అరుస్తుంది. వాళ్ళను నెట్టేస్తుంది. వాళ్ళుదూరంగా నేలమీద పడతారు. ఇంతలో లైట్ ఆఫ్ అయి షాడోప్లే ఎండ్ అవుతుంది. క్రితంలాగా యధాప్రకారం రాణి రొప్పుతూ గోడనానుకొని ఒణికి పోతుంది. మూర్తి నేల మీదపడి అపరాధిలా ఆమెకేసి చూస్తూ ఉంటాడు)

మూర్తి :- ఫర్‌గెట్ ఇట్ రాణీ! ప్లీజ్ ఫర్‌గెట్ ఇట్. నీకింతకోపం వస్తుందనుకోలేదు.

రాణి :- (కోపంగా) స్కౌండ్రల్ వాళ్ళకు మీకు తేడాఏముంది. వాళ్ళు మీలా రూడ్‌గా ప్రవర్తించారు.

మూర్తి :- (ఆశ్చర్యంగా) వాళ్ళు నిన్ను రేప్ చేసారా మై గాడ్ (రాణి మాట్లాడదు అతని వంకచూస్తూ కంట తడిపెడుతుంది. మూర్తి లేచి ధైర్యంగా దగ్గరకువస్తాడు) ఎక్స్‌క్యూజ్ మి రాణీ! వాళ్లు నిన్నింతపని చేశారని నాకు తెలియదు. ఎంతఘోరం జరిగింది. (అంటూ ఆమెను తీసుకొచ్చి సోఫామీద కూర్చో బెడతాడు. ఆలోచిస్తూ) ఎనీ హౌ ఐ విల్ ఫేస్ ది గూండాస్. బట్ హౌ: ఐ డోన్ట్ అండర్ స్టాండ్ (రాణి వంకచూసి) ఏంటి ఆలోచిస్తున్నావు. నేను, పట్టి అధముణ్ణన్ని. అనామకుణ్ణని ఆలోచిస్తున్నావుగదూ! నెవ్వర్. ఐ యామ్ నాట్ ఎ కవర్డ్ (రాణి అతని వంక కోపంగా చూస్తుంది.) నేను మాత్రం ఒకణ్ణే ఏంచేస్తాను. ఈ సమాజంలో ఒంటరిగా ఎవడూ ఏమీచేయలేడు. ఇదంతా లా & ఆర్డర్‌కు సంబంధించినది. రాణీ! తప్పంతా ప్రభుత్వానిది. మనకు రక్షణలేకుండా

పోయింది. మనం ఓట్లు ఇస్తే వాళ్ళు ప్రభుత్వం ఏర్పాటు చేసు కుంటున్నారు. మనం పన్నులు చెల్లిస్తే వాళ్ల ప్రభుత్వం నడుపు తున్నారు. మనం సురక్షితంగా వున్నామో లేదో చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీసులకు లేదంటావా ! దీస్ పోలీస్ రాస్కెల్స్ ఆర్ డూయింగ్ నథింగ్. కాలుమీద కాలేసుకూర్చుని కబుర్లు చెప్పుకోటం తప్పితే మరేమీలేదు. దేశంలో ఈ విధంగా అల్లర్లు అరాచకాలు జరుగుతుంటే ఇండివిడ్యుయల్స్ మనం ఏం చేయగలము. నలుగురు కలిస్తే ఏదన్నా చేయగలము. టెల్ మీ రాణీ ! వాళ్ల నిన్ను ఎత్తుకు పోవడానికి బాధ్యుణ్ణి నేనేనంటావా ! చూచికూడా ఊరుకున్నానంటావ్. నిజమే యస్ అన్నివిధాలా నిన్ను కాపాడతానని పెళ్ళినాడు ప్రమాణం చేసినమాట నిజమే. ఆమాట నేను నిలబెట్టుకోలేదు. నా ప్రతిజ్ఞకోసం నేను పోరాడ లేదు. అందుకేనా నామీద నీకీకోపం (అంటూ వణికి పోతాడు ఆమె కోపంతగ్గదు. ఇంతలో వెయ్యి మైక్రోఫోన్స్‌పెట్టి మాట్లాడు తున్నట్లు నాలుగు గోడలనుండి అంతరాత్మ అరుస్తుంది.) అంత రాత్మ! మూర్తి డబల్‌మార్చ్ డబల్‌మార్చ్ మూర్తి. డబల్‌మార్చ్ (మూర్తి ఆమాటలువిని వణికిపోతూ లేచి అటు ఇటూ చూస్తాడు రెండడుగులు వేస్తాడు) బ్రదర్ ఎందుకలా ఒణికిపోతావు, ఎందు కలా పారిపోతావు. సిట్‌డవున్. సిట్‌డవున్ సుస్త్రీ చేసిందా ఏం. అయితే పోయి పడుకో (ఇంతలో రాణి జాలిపడి లేచివచ్చి వణికి పోతున్న మూర్తిని సోఫామీద కూర్చోబెటుతుంది. మూర్తి పిచ్చివాడిలా ఆమె రెండు భుజాలు గట్టిగా పట్టుకొని కోపంగా నొక్కుతాడు)

మూర్తి :- ఐ వాన్ట్ దెమ్. యూ నో దెయిర్ హైడ్ అవుట్. ఐ వాంట్ దెమ్ టెల్‌మీ టెల్‌మీ ఫస్ట్.

రాణి :- (ప్రశాంతంగా) వాళ్ళిక్కడకు వస్తారని, వచ్చి డిన్నర్ తీసుకుంటారని మీకు చెప్పానుగదా! ఇంతలోనే మర్చిపోయారా.!

మూర్తి :- (ఆమెను వదిలేసి భయంగా) (ఆగిపోయినట్లుగా) వాళ్ళే ఇక్కడకువస్తారా వచ్చిడిన్నర్ తీసుకొంటారా ఇంపాసిబుల్. ఇన్క్రెడిబుల్ (కొంచెం ఆగి) ఉత్సాహంగా) ఓ నీ ప్లాను నాకు అర్థమయింది. డిన్నరు పేరుతో వాళ్ళకు విషమిచ్చి చంపి పగ తీర్చుకుంటా వన్నమాట. ఆకేసు కోర్టుకెక్కుతుంది. కోర్టులో నేను సాక్ష్యం చెపుతాను. యువ రానర్—ఐ యామ్ ది మర్డరర్. నా భార్య నిర్దోషి. వాళ్ళకు విషం ఇచ్చింది నేను. నా భార్యను వాళ్లు రేప్‌చేశారు గనుక నేను ఇలా పగతీర్చుకొన్నాను. మీరు విధించే శిక్షేమిటో నాకేవెయ్యండి. ఐ యామ్ రెడీ టు బేర్ ఇట్ హపిలీ అని చెప్పేస్తాను. నీకోసం ఆత్మ సమర్పణచేస్తాను.

రాణి :- అలాంటి పిచ్చి పను లేమి చేయకండి (గోడగడియారంచూచి) అప్పుడే ఆరుగంటలయింది వాళ్ళు, రానేవచ్చేస్తారు. వాళ్ళు వచ్చేసేలోగా సర్వ విషయాలు మీకు అన్ని చెప్పేస్తాను. మొదట్లో నే నేదో వాళ్ళను ప్రొఫెషనల్ గూండాస్ అనుకొన్నాను. కాని వాళ్ళు అలాంటి గూండాలుమాత్రంకారు. వట్టి అనాథులు అమాయకులు. భలే చిత్రంగా క్లవర్‌గా మాట్లాడుతారు. అపంతా వాళ్ళ అమాయకత్వం. తీరానన్ను రేప్ చెయ్యడానికి వచ్చినప్పుడుచూశాను గదా!

మూర్తి :- (చెవులు మూసికొంటు) ఆపు—స్టాపిట్ ప్లీజ్ —— ఇక భరించలేను. ఇక చెప్పొద్దు (అంటూ లేచి నిలబడతాడు ఒణికిపోతాడు)

రాణి :- (ప్రశాంతంగా) ఎందుకలా ఒణికిపోతారు శాంతించండి.

మూర్తి :- నో, నో, ఫస్ట్ ఐ మస్ట్ హావ్ వాటర్. నా నాలుక పిడచగట్టుకుపోతోంది. ఆ రీడింగ్ మాట వింటుంటేనే నాగుండె ఆగిపోతోంది.

రాణి :- (నవ్వుతూ) మీరు నాటకంలో లాగా యాక్టుచేస్తే ఎట్లా! ఇది జీవితంసార్ కాస్త నిదానించి ఆలోచించాలి. కంగారుపడకండి.

మూర్తి :- (కంగారుగా) ఇది నాటకం కాదు రాణీ. బిలీవ్ మి నాబాధ నీకెలా చెప్పేది, ఏమని చెప్పేది. ఎంతపని జరిగిందిరా భగవంతుడా (నెత్తి కొట్టుకుంటాడు)

రాణి :- (ప్రశాంతంగా) మీరు బాధపడనక్కరలేదు మూర్తిగారు. బలాత్కరించబడింది నేను. అవమానం జరిగింది నాకు మీకు కాదుకదా! వైడు యూ ఫీల్ అన్‌నెసెసర్‌లీ. మీ నాటకం నాకు చెప్పకండి మీనాటకాలన్ని నాకుతెలుసు. పెద్ద పెద్ద జీతాలు తీసుకునే మీ ఆఫీసర్ల నాటకాలన్ని నాకు బాగా అర్థమయ్యాయ్ వాళ్ళ భార్యల సంగతీ నాకు బాగాతెలుసు. ఈ ఐదు రోజులక్రితం వరకు నేను వాళ్ళలాగే పార్కులు క్లబ్బులు పెద్ద పెద్ద పార్టీలలో తిరిగాను. కవులు కథకులు చేసిన చర్చలలో పాల్గొన్నాను. అవన్నీ విన్నాక ఈ సోకాల్డ్ పెద్దమనుషులంతా ఒకరి నొకరిని మోసం చేసుకోడం తప్పితే ఒకరి నొకరు అర్థం చేసికోవడాని ప్రయత్నించటంలేదు. నిజం ముందు నిలబడటానికి భయపడుతున్నారు. ఎప్పుడూ ఏదో ఒకటి పోగొట్టుకుంటున్నామనే లేనిపోని భయం. నిజానికి మనం 'ఒకటంటు' కోల్పోతున్నామా అని అసలుకి అలాంటిది ఒకటంటు ఉందాని.

మూర్తి :- (మధ్యలో అందుకొని) ఇంతకీ నీ వనేది నన్నేగా? ప్రాణభయంకొద్దీ నిన్ను వదిలేసి వచ్చేసి నాస్వార్థం నేను చూసుకున్నానంటావ్. నెవర్, నెవర్ బిలీవ్ మి రాణీ నీవే నా ప్రాణం.

రాణి:- భార్యమీద అంత ప్రేమఉండబట్టే పాపం భార్య, పర్సు, కారు అన్నింటిని వీరుళ్ళా వదిలించు కొచ్చారు. (నవ్వి) ఈ ఐదురోజులలో వాళ్ళే మిటో ఈజీగా అర్థమయ్యారు. ఈ ఐదు సంవత్సరాలబట్టికాపురం

చేస్తున్నా మీరు మాత్రం అణుమాత్రం నాకర్థంకాలేదు. కారు అందంగా ఉందని మోజుపడి ఆ యువకులు కారుకు అడ్డంవచ్చారు. అదీ నాల్రోజులపాటు కారులో షికారు చేసి మోజు తీర్చుకుందామని, అందులో ఒకతను డ్రైవర్. ఇక డబ్బంటారా అది వాళ్ళ జీవితానికి కొత్త. డబ్బు అవసరం వాళ్ళకు జీవితంలో ఉండనే ఉన్నది. ఇక మూడోది నేను. వారి అపహరణా వాళ్ళ కిదే ప్రథమ ప్రయత్నం. స్త్రీతో సర్దాతీర్చుకోవాలనే కోరిక కూడా వారికీ లేక పోలేదు. ఇంతకు ముందు ఎన్నడూ వాళ్ళ కాకోరికా తీరలేదు. వాళ్ళ అమాయకత్వాని బట్టిచూస్తే వాళ్లు ఇంతవరకు స్త్రీని సరిగా చూసినట్లులేదు. చిన్నపిల్లల్లా పైబడి దొర్లడం తప్పితే ఏది ఎక్కడుందో కూడా తెలియని కొత్తవాళ్ళు. నేను వేసుకున్న స్కిన్ కలర్డ్ అండర్ వేర్‌ను కూడా గుర్తించలేనంతా అమాయకులు వారు. ఇకముందు పక్కా రేపిస్టులయితే కావచ్చేమో చెప్పలేను గాని ఈ గూండాగిరి మాత్రం వాళ్ళ కిదే ఫస్టు టయిమ్. ముందు ముందు ఇదే వాళ్ల ప్రొఫెషన్ అయితే కావచ్చు. ఆ కుర్ర వాళ్ళ అవసరాలు అలాంటివి మరి. అవి వాళ్ళని తీరని కోర్కెలు.

మూర్తి :- (అయిష్టంగా) ఇంతకీ నువ్వనేది వాళ్ళు నిరుద్యోగులు కావడంవల్లా వాళ్ళ కోర్కెలు తీరకపోవడం వల్లా సమాజం వాళ్ళను నిర్లక్ష్యం చేయడం వల్లనూ వాళ్ళలా తయారయ్యారని, వాళ్ళ నిలా వెంటేసుకొస్తున్నానంటావ్. కనుక దుర్మార్గానికి కూడా లైసెన్సు ఉండాలంటూ వాళ్ళని బలపరుస్తున్నానంటావ్. ఆల్‌రైట్ (కోపంగా) హుఁ అయితే ఈ ప్రపంచంలో ప్రతీవాడూ ఏదో రకంగా వంచితుడే బాధితుడే కోర్కెలు తీరనివాడే.

రాణి :- (ఆవేశం) మన కోర్కెలు వేరు, వాళ్ళకోర్కెలు వేరు. వాళ్ళ కోర్కెలు ప్రాథమికాలు, ప్రాణావసరాలు. ఇప్పుడు కలకత్తాలో జరిగే అపరాధాలకు ఇలాంటి కుర్రవాళ్ళే కొంతవరకు బాధ్యులవు తున్నారనేది కూడా మనం కాదనలేము. మీరు ఎన్నిరకాల టాక్సులు పే చేసినా, ఆ టాక్సుతో ఎంతగా పోలీసు సిబ్బందిని పెంచుకు పోతున్నా మన భవిష్యత్తు మాత్రం ఈ పోలీసులవల్ల సురక్షితంగా ఏమాత్రం ఉండబోదు. అపరాధాలు చేస్తున్న ఈ కుర్రవాళ్ళ సంఖ్య నానాటికి పెరుగుతోంది. వీళ్ళను ప్రొఫెషనల్ గూండాలుగా లెక్కకట్టి అటు పక్కా గూండాల్లోకినెట్టి వేస్తారో లేక కోర్కెలు తీరని నిరపరాధులుగా భావించి మీలో కలుపుకుంటారో! వాళ్ళను ఏంచేస్తారో మీరే చెప్పండి. ఈ విషయంలో మనం ఏదో ఒక నిర్ణయానికి రాకతప్పదు. వీళ్ళని గురించి ఆలోచించ కుండా వదిలేస్తామా — రేపుమళ్లీ ఇంకొకళ్ళ. కారు దొంగిలించవచ్చు. ఇంకో ఆవిడనూ బలాత్కరించవచ్చు ఇలాపెరిగి పెరిగి వాళ్లు పెద్ద ప్రొఫెషనల్. గూండాలయి పోయి: ఇంకేమేమి చేస్తారో వాళ్ళకే తెలియకపోవచ్చు. వాళ్ళ కంట్రోలునుంచే వాళ్లు దాటి పోవచ్చు.

మూర్తి :- నీ ఆవేశం నాకి పుడు అర్థమయింది. ఎక్స్క్యూజ్ మీ రాణి ఇంత వరకు నేను నాదృష్టితోనే ఆలోచించాను గాని నీలా లోకం దృష్టితో ఆలోచించ లేకపోయాను. అందుకే కాబోలు నిన్ను అర్థం చేసుకుంటానికి నా కింత టయిమ్పట్టింది. నీవు చెప్పేదినిజం ముమ్మాటికి నిజం రాణీ. నీవు అటు ఇటూ రెండువైపులా ఆలోచించావు. ఇక నేటినుండి మనం కొత్తరకంగా ఆలోచించక తప్పదు.

రాణి :- (సంతోషంతో) నర్టెన్లీ మనం కొ త్త మార్గం ఒకటి వేసితీరాలి. ఇంకా నేలవిడిచి సాము చేయడం అవివేకం. ఈ నేలనే నమ్మి కొని ఈ నేలనే గట్టిపునాది చేసుకోవాలి.

మూ ర్తి :- ఐ హోప్ నో అబ్జెక్షన్. అందుకు నాకేమి అభ్యంతరంలేదు. ఇందాక అబ్బాయి సంగతి వచ్చినప్పుడు ఈ పాయింట్ డిస్కస్ చేసి ఒక నిర్ణయానికి రానేవచ్చాము ఐ యామ్ నాట్ ఇర్రెస్పాన్సి బుల్ రాణీ! ఉయ్ మస్ట్ హావ్ ఎ చైల్డ్ ఫస్ట్ వెరీ క్లెవర్ (రాణిని అభినందిస్తూ) ఇవాళ నువు చాలా సర్ప్రయిజింగ్‌గా మాట్లాడావు రాణీ. నన్నెంతో ట్రాప్ చేశావు. నేను వట్టి పిరికి వాడినని ఇట్టే పసికట్టేసి మనకు కాబోయె బిడ్డధై ర్యవంతుడూ, ధీమంతుడూ కావాలంటున్నావ్. అందుకనే నీలాంటి ముఖం. నీలాంటి స్మార్ట్ లుకింగ్ వాడికుండా లంటున్నావ్. వెరీ గుడ్, వెరి గుడ్. యు ఆర్ వెల్.

రాణి :- (ప్రశాంతంగా) మన ఉడ్‌బి చైల్డ్ మనలో ఎవరిలాఉన్న ఫరవా లేదు. అతనికి తల్లిని నేనేగదా! వాడికి మన ఇద్దరి ముఖాలు కాకుండా మూడో ముఖం ఏదన్నావచ్చి పడితే మాత్రం మీరు బాధపడతారుగదూ! ఈజ్ ఇట్. నాట్ అందుకే వాడు నాలాఉంటే సరిపోతుందంటాను.

మూ ర్తి :- (భయంగా) వాట్ డు యూ సే? ఏమిటి ఆలా అంటు న్నావ్?

రాణి :- మీరు ఏమీ భయపడనక్కర్లేదు. వాళ్లు వట్టి అమాయకులు. సెక్సంటే తెలియనివారు ఆవీధులు కూడా పాపం వాళ్ళకు తెలియవు. చివరకు ఆనంద నిలయం వరకు వాళ్ళను నేనే గైడ్‌చేసుకొచ్చాను. వాళ్ళు అంతటి అమాయకులు అలాంటి అమాయకుల్ని దారికి తీసుకురావటానికి ఎంతో శ్రమపడ్డాను. అయినా నాశ్రమ ఫలించింది.

చివరకు వాళ్ళలో ప్రేమానురాగాలూ, ఆత్మీయతలూ చూడగలిగాను. క్షణక్షణానికి వాళ్లా మారిపోయారు. వాళ్ళ ఫ్రెండ్స్ చూపెట్టిన ప్రేమానురాగాలకు కృతజ్ఞతగా వాళ్ళను మనింటికి డిన్నరుకు ఆహ్వానించాను (గడియారం వంకచూసి) వాళ్ళువచ్చే టయిమ్ అయింది. మరి మీరు వాళ్ళకు స్వాగతమే ఇస్తారో లేక సెండాఫ్ చెప్తారో వాళ్ళొచ్చేలోపే తేల్చేసుకోండి. వాళ్ళను మీరు గెటవుట్ చేశారా వాళ్ళు తిరిగి గూండాలుగా మారిపోతారు. వాళ్ళు రావడం మాత్రం ఖాయం. ఆవచ్చినవాళ్ళు అవమాన పడడం మాత్రం జరగకూడదు. వాళ్ళను సక్రమంగా గౌరవించిన నాడే మన మనుగడ మన భవిష్యత్తు నిరాటంకంగా సాగిపోతుంది. ఇదంతా ఇంతసేపు ఇంత వివరంగా ఎందుకు చెపుతున్నానంటే ఈ ఇల్లు మీది గనుక ఇప్పుడు ఇదంతా మీమీద ఆధారపడిఉంది. గనుక ఇట్ ఈజ్ యువర్ రెస్పాన్సిబుల్టీ.

మూర్తి :- (సంతోషంగా) రాణీ ! ఏమిటాలా మాట్లాడుతావ్. ఈ ఇల్లు నీది కూడాను వై నాట్.

రాణి :- ఈ ఇల్లు నాదికూడా అనేది అప్పుడే తేలేది కాదు. రేపు మనం కలిసి ఉంటామో లేక విడిపోతామో అనే దానిమీద ఆధారపడి ఉంది.

మూర్తి :- (ఆశ్చర్యంగా) డైవోర్స్. అసలు విడాకుల మాట ఇప్పుడెందుకొచ్చింది రాణీ !


రాణి :- మీరు ఇప్పుడు ఐదు రోజుల కథంతా విన్నారుకదా ! (మూర్తి ఏదో చెప్పబోతాడు ఇంతలో తలుపుకొట్టిన చప్పుడు అదివిని మూర్తి ఉలికిపడతాడు) అదిగో అకుర్రాళ్లురానే వచ్చేసారు. వెళ్ళి తలుపుతీసి స్వాగతం చెప్పండి (మూర్తి వణికిపోతాడు మాట్లాడడు మళ్ళీ తలుపు చప్పుడవుతుంది. మూర్తి నిస్సహా

యదుగా రాణి వంకచూస్తాడు) అయితే నేనే వెళ్ళి తలుపు తీస్తాను. (అంటూ సాగుతుంది)

మూర్తి :- (పిలుస్తూ) రాణీ ఆగు ఆగు ప్లీజ్ ప్లీజ్ ఒంటరిగా వెళ్ళకు రాణీ. ఏదన్నా ప్రమాదం జరగొచ్చు. అంత తొందరెందుకు? వాళ్ళను చూచి మనం భయపడినట్లుగా తొందర పడి తలుపు తీయడమెందుకు? కాస్తలేటుచేస్తే మనం వాళ్ళకు భయపట్టంలేదని గ్రహిస్తారు. ఆపాటన్నా వాళ్ళకు తెలిసిరావాలి రాణీ. ప్లీజ్ నేను వస్తానులే ఒక నిముషం ఆగు ప్లీజ్ (అంటూ తన జేబులోనుంచి మందు సీసాతీసి రెండు పిల్స్ వేసుకుంటూ) ఈ నెర్వస్ వీక్‌నెస్ ఇంకెప్పుడు పోతుందో. రేపు డాక్టరు దగ్గరకు వెళ్ళి మళ్ళీ థరో చెకింగ్ చేయించుకొని నెర్వస్ ఫెయిల్ కాకుండా మంచిమందు తీసుకోవాలి రాణీ. (ఆమాటలు విని రాణి నవ్వుతుంది మళ్ళీ తలుపు చప్పుడు మూర్తి వణికిపోతాడు) అయితే పద తలుపు తీద్దాం (నవ్వుతూ) రాణి ముందు నడుస్తుంది. రాణి వెనుక కంగారుగా మూర్తి నడుస్తుంటాడు. రాణి నవ్వులమధ్య, మూర్తి కంగారు మధ్య తెరపడుతుంది.)

— * —

# దోపి



రచన : దోనేపూడి రాజారావు

# దోషి

(సెంటిమెంటల్ ట్రాజెడి)

(ప్రజామత సీరియల్)

పాత్రలు :

1. రాజశేఖరం :- రచయిత వయస్సు 40 సం॥
2. రాజ్యం :- రాజశేఖరం భార్య వయస్సు 30 సం॥
3. అశ్వత్థామ :- అభ్యుదయ రచయిత వయస్సు 25 సం॥

ఇంకా మిత్రమండలి సెక్రటరీ, సభ్యులు. అమెరికన్ రచయిత, విలేఖరి, పేపరుబాయ్, టెలిగ్రాంప్యూన్. పోష్టుమాన్ మరియు ఫోన్.

సమయం రాత్రి 8-9 గంటలు. రాజశేఖరం డ్రాయింగ్ రూమ్. రాజశేఖరం త్రాగి మంచం మీద పడిఉంటాడు. రేడియోలో సన్నగా సంగీతం విన్పిస్తూంటూంది. తాగిన మత్తులో రాజశేఖరం చేయితగిలి టీపాయ్ మీదున్న భాళీగ్లాసు, సీసా క్రిందపడి పగిలిపోతాయి. ఆ శబ్దం విని లోపలినుంచి అతని భార్య రాజ్యం పరుగెత్తుకు వస్తుంది.

రాజ్యం :- (దగ్గరకు వచ్చి విసుగ్గా) "ఏమిటది?"

రా శే :- (కోపంగా ఆమెను తోసేస్తూ) "ఏమిటా, నా తలకాయ! ఫర్ గాడ్ సేక్ లీవ్ మి ఎలోన్" (రాజ్యం వెళ్ళి పెద్దలైటు వేయబోతుంది.)

రా శే :- (కోపంగా) "నో, నో, లైటు వెయ్యబోకు"

రాజ్యం :- (కోపంగానే) "లైటు వెయ్యకపోతే, గాజుపెంకులు గుచ్చుకొని ఛస్తారు."

రా శే :- "ఛస్తే చచ్చాలే. నువు హాయిగా బ్రతుకుదువుగాని"

రాజ్యం :- (కన్నీళ్ళు పెడుతూ, దీన స్వరంతో) "ఏమిటీ మాటలు, మీరేనా అనేది. ఎంతగా మారిపోయారు. నామీద అంత కోపమెందుకు, నేను చేసిన తప్పేమిటి. కావాలని వచ్చినందుకా. నాకీ శిక్ష ?"

రా శే :- (కోపంగా) "చాల్లే సానుభూతి, నీ మొహం చూస్తేనే దరిద్రం. నా కళ్ళముందునుంచి ఫో. అవతలకు ఫో, గెటవుట్"

రాజ్యం :- (వచ్చేకోపం ఆపుకుని) ఏమిటిది ? ఈవాళ మరీ ఇంత శ్రుతిమించి పోయారు.?

రా శే :- "ఇడియట్. ఇహ నీ ముఖం నేను చూడను"

రాజ్యం :- (కోపంగా వెళ్ళిపోతూ) "హుఁ ఒకపుడు ఈ ముఖం కనిపిస్తే చాలని కాళ్లరిగేలా కాలేజిచుట్టూ తిరిగారు. ఈ నాడు ఈ ముఖంచూస్తేనే మీకు దరిద్రమైపోయింది. ఒక్కసారి మీ ముఖం అద్దంలో చూచుకొండి. ఎవరి ముఖంచూస్తే దరిద్రమో ? ఎవరి ముఖం ఎలాంటిదో లోకానికీ తెలుసు. మంచీ చెడ్డా తెలియని ఆ టీనేజ్ లో మెరిసేదంతా బంగారమనుకొని పత్రికల్లోపడ్డ కథలన్నీ చదివి, ఆ పాత్రలలోని మంచి తనమంతా మీలో ఉందనుకొని మోసపోయాను. నిజంగా నేను చదువుకున్న ఇడియట్ని. నిజంగా పిచ్చిదాన్ని. ఒకటికి నాలుగు ఉత్తరాలు వ్రాసి మనసిచ్చి మోసపోయాను. రాసుల్ని కాదని రాతిన్ని ప్రేమించి వచ్చినందుకా నాకీ శిక్ష ? మీ రచనా సృష్టికి ఆటంకం.

రాజ్యం :- 'కలగగూడదని మిమ్మల్ని కాదని నేను ఉద్యోగం చేశాను. అదంతా ఇప్పుడు దరిద్రమై పోయింది'

రా శే :- (ఆమె మాటల్లో నిజం గ్రహించి సిగ్గుపడి నెమ్మదిగా లేచి, జాలిగా) 'ఏమన్నావు రాజ్యం. నిజంచెప్పావు. నువు చెప్పింది నిజం' (రాజ శేఖరం తిరిగి తనమంచం మీదకు వెళ్ళిపోయి నిద్రపోతాడు. ఇంతలో రేడియోలో ఇంగ్లీషు వార్తలు వస్తాయి.)

'మిస్టర్, రాజశేఖరం ఈజ్ అవార్డెడ్ టుడే ఏ నేషనల్ అవార్డ్, ఫర్ హిజ్ గ్రేట్ నావల్ 'పునర్జన్మ' కాస్ట్ ఆఫ్ వన్‌లాక్ (ఈవార్త కుర్చీలో కూచుని పరాకుగా వింటుంది. ఇంతలో ఫోన్ మ్రోగుతుంది. రాజ్యం లేచి వెళ్ళి ముందు రేడియో కట్టేసి ఫోన్ ఎత్తుతుంది)

రాజ్యం :- 'హలో, హలో, నేను మిసెస్ రాజశేఖరం'

ఫోను :- నేను 'కాటా' పత్రిక ఆఫీసునుంచి మాట్లాడుతున్నాను. కాటా రిపోర్టరును. మీరు రేడియో వార్త విన్నారుకదూ!

రాజ్యం :- ఆఁ! ఆఁ! ఇప్పుడే విన్నాను.

ఫోను :- వారితో ఫోనులో మాటాడాలి. దయచేసి కొంచం పిలుస్తారూ ?

రాజ్యం :- వెరీ సారీ, వారు నిద్రపోతున్నారు.

ఫోను :- అప్పుడే నిద్రపోయారా ? వారి స్టేట్‌మెంటొకటి మా కర్జంటుగా కావాలి.

రాజ్యం :- (మవుత్ పేస్‌కి చెయి అడ్డంపెట్టి స్వగతంగా) అబ్బబ్బ. ఆయన ఇప్పుడు స్పృహలో లేడని తాగి పడున్నాడని ఎలాచెప్పేది. ఈ శుభవార్త ఆయన్ని మేల్కొలిపి చెప్పినా ఆయన వినేమూడ్‌లో లేరు. అధవా విషయం చెప్పినా రిప్లై ఇస్తాడన్న నమ్మకం అసలే లేదు. (చెయి తీసివేస్తుంది)

ఫోను :- అయితే వారిప్పుడు లేవరంటారు ?

రాజ్యం :- అయామ్ సారీ. వారి కివాళ్ళ ఒంట్లో బాగోలేదు. ఇప్పటిదాకా బాధపడి ఇప్పుడే నిద్రపోయారు.

ఫోను :- అయితే కొన్ని వివరాలు చెప్పండి మేడం. వారి ఫస్టువర్కు 'అందాలరాణి' అంతేనా ?

రాజ్యం :- యస్, సారధిలో సీరియల్‌గా వచ్చింది.

ఫోను :- నెక్స్టు

రాజ్యం :- ఆ తరువాత కలం — కాగితం వ్రాశారు

ఫోను :- మేడం ఆయనవర్క్సు అన్నీ మీకు కంఠోపాఠంగాఉందే. అవునవును. ముందు మీరు వారి వర్క్సుని ప్రేమించి తరువాత ఎప్పుడో వారిని వివాహమాడారట. అంతేనా ?

రాజ్యం :- (నవ్వుతూ) మీ కింకేం కావాలో చెప్పండి ?

ఫోన్ :- థ్యాంక్స్. ఇంకేమి అక్కరలేదు. ఆ తరువాత వచ్చిన రచనలన్నీ మీకు తెలుసు. నేనూ వారి భక్తుడ్నే. మానవ హృదయంలోని లోతుపాతుల్ని వెలికితీసిన ఏకైక రచయిత శ్రీ రాజశేఖరం. మనమూలోకాన్ని చూస్తూనేఉన్నాము. ఆయనా చూస్తున్నారు. కాని ఆయన దృష్టికి సృష్టికి ప్రత్యేక అర్ధాలున్నయ్. ఫోను జీవితం మీద వారి కున్నంత సింపధి, శాక్రిఫైస్ మనకెక్కడుంది వారి రచనలు చదివి లోకం తన సమస్యలని పరిష్కరించు కుంటోంది. ఆయన రచనలు సమాజంలో ఒక సోల్యూషన్‌గా పని చేస్తున్నవి. హి ఈజ్ మై ఫేవరిట్ రైటర్.

రాజ్యం :- (నవ్వుతూ) 'థాంక్యూ. థాంక్యూ. (అంటూ ఫోను పెట్టేస్తుంది తనలో స్వాగతంగా) ఈ ప్రైజుమాట చెబితే ఆయన ఎంత సంతోషిస్తారో ! ఈ ప్రైజు కోసమని ఎన్నాళ్ళనుంచి ఎదురు చూస్తున్నారో ! పాపిష్టిదాన్ని ఆ కాసేపు నోరుమూసుకుని పడుంటే రేడియోవార్త స్వయంగా వినేవారు. ఇప్పుడు ఆయన్ని ఎలాలేపేది ? ఈ శుభవార్త చెప్పకుండా ఎలా ఉండేది ? (బాధగా లేచి గదిలోనుంచి వెళ్ళిపోతుంది.)

—: o :—

## రెండవ దృశ్యం

(మరునాడు ఉదయం ఆరు గంటల సమయం. రాజశేఖరం అప్పుడే హడావిడిగా లేచి టైము చూచుకొంటాడు.)

రా శే :- అబ్బ అప్పుడే ! ఆరు గంటలయిందా ? నాలుగింటికి లేచి సీరియల్ రాద్దామనుకొన్నాను. ఇంక ఎపుడు వ్రాసేది? పది దాటిందంటే, వాళ్ళు ఫోను మీద ఫోను చేస్తారు. (అంటూ హడావిడిగా లేచి టేబిల్ మీదున్న కలం కాగితాలు తీసుకొచ్చి, టీపాయ్ ముందు ఈజీ ఛయిర్‌లో కూర్చుంటాడు. ఇంతలో పేపర్ బోయ్ గడపలోకివచ్చి 'పేపరుసార్' అంటూ పేపరు రాజశేఖరం వళ్ళోకి విసిరి వెళ్ళిపోతాడు రాజశేఖరం ముందు పేపరు విప్పి చూసి ఆశ్చర్యపోతాడు.

రా శే :- (చదువుతూ) ప్రఖ్యాత రచయిత రాజశేఖరం ప్రసిద్ధ నవల 'పునర్జన్మ'కు లక్షరూపాయల జాతీయ బహుమతి. ప్రభుత్వం చేపట్టిన పడుపువృత్తి నిర్మూలనకు పునర్జన్మ ఒక చక్కని పరిష్కార మార్గం —— రాష్ట్రపతి ఉద్ఘాటన.

ఆకలి బాధను తట్టుకోలేక వేశ్యావృత్తి కందకంలో పడి మునిగిపోతున్న 'వాణి'ని హృదయేశ్వరిగా స్వీకరించిన యువకుడు 'వాసు' నేటి యువ ప్రపంచానికి ఆదర్శప్రాయుడు. వాసు లాంటి యువకులు ఇంటింటా ఉద్భవించాలి —— అంటూ స్త్రీ సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి తాయారమ్మ పునర్జన్మను అభినందించారు.

(ఇంతలో ఫోను మ్రోగుతుంది. రాజశేఖరం వెళ్ళి ఫోను ఎత్తుతాడు)

రా శే :- 'హల్లో'

ఫోను :- 'నమస్కారం రాజశేఖరం గారూ! కంగ్రాచ్యులేషన్స్. నేను లాస్ట్ ఇయర్ నేషనల్ ప్రైజు తీసుకొన్న రామనాధాన్ని

రా శే :- 'థాంక్యూ బ్రదర్'

ఫోను :- నేను న్యూస్ రాత్రే విన్నాను. అప్పుడు మిమ్మల్ని డిస్టర్బ్ చేయటం ఎందుకా, అని ఫోను చేయలేదు.

రా శే :- దట్సాల్ రైట్ (ఫోనుపెట్టేస్తాడు మళ్ళీ ఫోనుమోగుతుంది. ఫోను ఎత్తి) హలో — ఐ యామ్ రాజశేఖరం

ఫోను :- హల్లో నేను హంస పత్రిక సంపాదకుడ్ని. వెరీగుడ్ న్యూస్. కంగ్రాచ్యులేషన్స్. మీ నవల పునర్జన్మ చదివాను. చాలా బాగుంది.

రా శే :- థాంక్యూ వెరీమచ్ (అంటూ ఫోను పెట్టెస్తాడు. మళ్ళీ మోగుతుంది)

హలో. రాజశేఖరం స్పీకింగ్

ఫోను :- నేను పబ్లిషర్ ప్రకాశరావుని మాటాడుతున్నాను. ఈసారి మీకు ప్రైజు వస్తుందని, నాకు ముందేతెలుసు. పునర్జన్మ రెండు వేల కాపీలే వేసి చాలా తప్పుచేశాను. ఈరోజే మళ్ళీ ప్రెస్‌కిస్తున్నాము ప్రూఫ్‌లు మాత్రం కాస్త త్వరగాచూడాలి సార్.

రా శే :- ఆల్‌రైట్ మిష్టర్‌రావు (ఫోను పెట్టేస్తాడు. మళ్ళీ మోగుతుంది. ఫోను ఎత్తి) హల్లో, రాజశేఖరం హియర్‌ఈజ్.

ఫోను :- హల్లో, నేను కామినీ పిక్చర్స్ ప్రొడ్యూసర్ నా బంధాన్ని మాటాడు తున్నాను. హీరోయిన్ రాధ ఇప్పుడే ఫోను చేసింది. మీ నవల ఆమెను ఎంతగానో మూవ్ చేసిందట ఆ నవల పిక్చరైజ్ చేస్తే ఏపాటి ఎమోంటుకయినా, కంట్రాక్టు రాస్తానంటుంది. నవల్లోని వాణిపాత్ర ఆమె నటించితీరాలట. మామూలుగా అయితే ఆమె వన్‌లాక్ తక్కువకు రాదు. మిమ్మల్ని కలుసుకుంటానికి వస్తున్నాను. ఇంటిదగ్గర ఉంటారుగదూ!

రా శే :- నో, నో, నో, ప్లీజ్, డోన్ట్ కమ్ టుడే కనీసం ఇవాళ నన్ను రెష్టు తీసుకోనివ్వండి'' (అంటూ ఫోను పెట్టేస్తాడు. ఇంతలో మిత్రమండలి సెక్రటరీ, సభ్యులు పూలమాలలతో, జే జేలు కొట్టుకుంటూ ప్రవేశిస్తారు)

సెక్రటరీ :- (రాజశేఖరం మెడలో దండవేసి) కంగ్రాచ్యులేషన్స్ సార్.

రా శే :- డోన్ట్ స్టాండ్, డోన్ట్ స్టాండ్, సిడౌన్. సిడౌన్.

సెక్రటరీ :- సార్, మీరింకా బాగా వ్రాయాలి సార్. భయమెందుకు సార్, ఏ వెధవైనా బెదిరిస్తే కాకితో మాకు కబురు చెయ్యండి. వాడి చమడాలు వలుస్తాము. మిత్రమండలి బ్రతికున్నంతవరకూ మీకేం భయంలేదు. (రాజశేఖరం నవ్వుతాడు. నౌకరు కాఫీలు తెచ్చిస్తాడు)

వొకసభ్యుడు :- (కాఫీ చప్పరిస్తూ) వాణి పాత్రమీద మీకింత సానుభూతండి, వాసు పాత్ర సృష్టించి మా యువతరానికి పేరుతెచ్చారు. (ఇంతలో అభ్యుదయ రచయిత అశ్వత్థామ ప్రవేశిస్తాడు)

అశ్వత్థామ :- (హడావిడిగా) అన్నయ్యా ! అన్నయ్యా ! వదినేది ? ముందు ఆమె ముఖం చూడాలి (కేకవేస్తూ) వదినా (లోనికి వెడతాడు.)

అశ్వద్ధామ :- (లోపల) వదినా, ఇవాళ సింగల్ కాఫీ ఇస్తేచాలదు. స్వీటు హాటు అన్నీ ఇవ్వాలి. (హాలులోనున్న వాళ్ళు. వాళ్ళ మాటల్ని వింటుంటారు)

రాజ్యం :- (లోపల) అవన్నీ ఇప్పుడు కాదు అశ్వం. రేపు నీ పెళ్ళి అయ్యాక ఇల్లాలికి పురమాయించు. ఇదుగో కాఫీ. హాల్లో సాహిత్య చర్చ జరుగుతుంటే తమ రిక్కడి కొచ్చా రెందుకో ?

అశ్వ :- రచయితగారికి లక్షరూపాయల బహుమతివస్తే రచయిత భార్యామణిగారి కళ్ళకు మేము కనపడతామో ? లేదో? చూచిపోదామని

Acc no - 10796



ముందిక్కడకు వచ్చాను. మీ ఆడవాళ్ళకెపుడు డబ్బు కావాలి. ఎంత తక్కువ వ్రాసి ఎంత ఎక్కువ డబ్బు తెస్తాడాని భర్తవంక ఎదురు చూస్తుంటారు. ఇహ రచయిత ఎంత తక్కువగా వ్రాసి, ఎంత ఎక్కువగా పేరు సంపాదించుకొందామని ట్రై చేస్తుంటాడు?

రా శే :- (కేక + నవ్వు) అశ్వం. అశ్వం, ఇలారా (కేకలేస్తాడు. రాజశేఖరం. అశ్వద్ధామ వస్తాడు)

అశ్వద్ధామ :- వస్తున్నా. వస్తున్నా. ఏమిటన్నాయ్, మా అన్నయ్యగారికి రేపటినుండి అన్నీ సన్మానాలే, అన్నీ సభలే.

రా శే :- ఇంతకీ నువ్వు ఇప్పుడు ఏమి వ్రాస్తున్నావో చెప్పవోయ్, హెడ్ కథలు వ్రాస్తున్నానన్నావు. ఎంతవరకు వచ్చావు.

అశ్వం :- మహర్షు కథలముందు మా హెడ్ కథలు ఏంపనికి వస్తాయి. వాటికి ప్రయిజులిస్తారా ? పాడా ? సైన్సు కాదట. సెంటిమెంటు కావాలట. బుద్ధి వికసించకపోయినా హృదయ ముంటే చాలట.

సెక్రటరీ :- (రాజశేఖరంతో) సారీ, నిజంగా వారు సృష్టించిన వాణి పాత్ర అపూర్వం సార్.

అశ్వం :- నవల్లోని వాసు పాత్ర మరేనేమో నన్నయ్యా ! లేకపోతే ఆ పాత్ర అంత పరేఫెక్టగా రాదు.

రా శే :- (నవ్వు) మీ యువ రచయితల ముందు మేమేమి మాట్లాడ లేమోయ్, కాదంటే కర్రేసు కొస్తారు.

మిత్రమండలి :- (అందరూ) వెళ్ళొస్తాం సార్.

రా శే :- "థాంక్యూ"

అశ్వం :- నేనూ వెళ్ళొస్తానన్నయ్యా ! (వెళ్ళిపోతాడు రాజ్యం వచ్చి తనను అభినందించలేదని బాధలో అటూ ఇటూ తిరుగుతున్న శబ్దం)

రా శే :- (పిలుస్తూ) రాజ్యం, రాజ్యం.

రాజ్యం :- (లోపలినుంచి) ఇక్కడ పౌయ్యి దగ్గరున్నా ఇంకా పలేటు కాలేదు. జస్ట్ ఎ మినిట్ (నవ్వుతూ లోపలనుండి బయటకు వస్తున్నధ్వని)

రా శే :- ముందు ముఖంమీద చెమట తుడుచుకో (దగ్గరకువస్తాడు) ఈ పొద్దు ఇంతమంది ఫోనులుచేసి స్వయంగా ఇంటికివచ్చి నన్ను అభినందించి పోతుంటే నువు ఒక్కమాటకూడా అనలేదు. నాకు బహుమతి రావటం నీకు అంత కష్టంగా ఉందా ఏం ? చెల్‌మీ నీకిష్టం లేకపోతే రెఫ్యూజ్‌చేస్తాను. వద్దనికూడా నేను పెద్దవాడిని అయిపోవచ్చు.

రాజ్యం :- (సిగ్గుగా) నో, నో, నెవర్, నాకీరోజు పర్వదినం, గర్వదినం. మీ విజయం నా విజయం కదూ ! ప్రభుత్వం మీకు విజయమాల లేసింది. మీవాణి వాసుపాత్రలు ధన్యులయ్యారు.

రా శే :- (కోపంగా) ఇడియట్, స్కౌండ్రల్, లైయర్ (మరీకోపంగా) ఐ యామ్ నాట్ ఎ ఫూల్ (ఆమె భుజంమీద కొట్టిన చప్పుడు) నేనేమి పిచ్చివాడ్నికాదు రాజ్యం. నీముఖం, నీకళ్ళు, నీమాటలు వాటి అర్థాలు తీయగల వివేకం ఇంకా నాలోచావలేదు రాజ్యం. చావలేదు. ఇంత చిన్నపుస్తకం వ్రాసి అంత పెద్ద ప్రైజు సంపాదించిన మోసగాడినని, మాయవాడినని లోకానికి నీవు చాటాలనుకొంటున్నావ్ ఈజ్ ఇట్‌నాట్ ?

రాజ్యం :- (వినయంగా) ఏమిటి, మీరనేది అవసరమైన కంగారు, ఎందుకలా భుజాలు తడుముకుంటారు. మీభయాన్ని మీరే బయట పెట్టుకుంటారు. అనవసరంగా క్రోధాన్ని పెంచుకొని బ్లడ్‌ప్రెషర్ని పిల్చుకొంటారు. కాస్త శాంతించండి (అతని కుర్చీలో కూచోబెడుతుంది. అతనికోపం చల్లారదు)

రా శే :- ఏదీ, ఆ పుస్తకము ఇలా తగలెయ్

రాజ్యం :- ఏ పుస్తకం ?

రా శే :- నీ కిచ్చిన పునర్జన్మ

రాజ్యం :- (టేబిల్ దగ్గరకువెళ్ళి) ఐనెవర్ గివ్‌యూ, ఇది మీరు నాకు ప్రజెంట్‌చేసిన పుస్తకం ప్రాణంతో సమానం. ఐనెవర్ గివ్‌యూ.

రా శే :- ఇచ్చితీరాలి. యూ మస్ట్ (ఇంతలో టెలిగ్రామ్ ప్యూన్‌వస్తాడు.

టె ప్యూ :- టెలిగ్రామ్స్ (రాజశేఖరం వెళ్ళి తీసుకొని చదివి)

రా శే :- డామ్ దీజ్ గ్రీటింగ్స్ (విసిరికొడతాడు, రాజ్యంలో) నాసోదరి లక్ష్మిని ఈ నవలలో వాణిగా చిత్రించానానేగా నీ ఉద్దేశ్యం ఇదివరకు చాలాసార్లు ఎత్తిపొడిచావులే. ఆ నవల కీ ప్రైజు వచ్చిందనేగా, నీకు నవ్వుగా ఉంది. నో, నో, నో- దీసీజ్ ఆల్ టోటల్‌లై నా సిస్టర్ లక్ష్మికి నావాణి పాత్రకు పోలికలేదు. లక్ష్మి ఒక్కతేనా ఈ లోకంలో ఎంతమంది యువతులు తిండి కోసం గతిలేక శరీరం అమ్ముకొని పొట్టపోసు కోవడంలేదు.

రాజ్యం :- (సానుభూతిగా) మీకు అంతే కోసం పైగా తనుకేమో పెద్ద ఇంట లెక్చుయల్ రైటర్‌నని గర్వం నవల్లోని వాణిపాత్ర కోసం మీరంత శ్రమచేసి సానుభూతి చూపించారే నిజజీవితంలో మీ. సవతి చెల్లెలు లక్ష్మికి రవ్వంత సాయంచేశారా ? ఒకవైపు తల్లి తండ్రులను కోల్పోయి, తెలంగాణా గలాటాలో భర్తను పోగొట్టుకొని.

రాజ్యం :- పోలియో వచ్చిన బిడ్డను చంకనవేసుకొని ఆర్థికసహాయం కోసం ఇంటికి వస్తే, గెటవుట్, గెటవుట్! అని రోడ్డుమీదకు తరిమారే ఆమే మీసొంత చెల్లెలయితే, అలాచేస్తారా ? ఎప్పుడో చిన్నప్పుడు మీసవతి తల్లి మిమ్మల్ని కష్టపెట్టిందని ఆకసికాస్తా నిర్దోషి లక్ష్మి మీద చూపెడతారా ? ఎంతసేపు మీ రచనలు మీ పాత్రల సుఖ దుఃఖాలు. వాళ్ళ భూత భవిష్యత్తులకు శబ్దార్థాలలో మెరుగులు

పెట్టటం తప్పితే. రక్తమాంసాలున్న మానవులమీద ఆవగింజంత అభిమానంకూడా లేకపోయింది. మానవులకంటే కాగితపు బొమ్మలే మీకు ఎక్కువ. ఇదేగా మీ హ్యూమానిటి, ఆచరణలేని సాహిత్యం ఎందుకు, అలంకారానికా వ్రాసేది. (ఇంతలో పోష్టుమాన్ వస్తాడు.)

పోష్టుమాన్ :- 'పోస్టు' (అంటూ లెటర్ ఇస్తాడు రాజ్యం అందుకుని చదువుతుంది. అది శేఖరం చెల్లెలు లక్ష్మి వ్రాసిన ఉత్తరం)

రాజ్యం :- (లెటర్ చదువుతుంది) అన్నయ్యా ! నా దారి నేను వెతుక్కున్నాను. నీ చెల్లెలు లక్ష్మి గత్యంతరం లేక నీచాతి నీచమైన వేశ్యావృత్తి నవలంభించింది. పోలియో వచ్చిన బిడ్డకూడాపోయాడు. గోపాల్ స్ట్రీట్ కాకినాడలో ఉంటున్నాను. (బాధగా) ఏమండి, లక్ష్మి ఈనాడు ఈ దుస్థితికి దిగిపోయి మురికికూపంలో మునిగిపోయిందంటే దానికి కారణం మీరు. ఆనాడు ఆమెను అలక్ష్యం చేసి ఈనాడు ఆమె సర్వనాశనానికి కారకులైంది మీరు. ఈ మహా రచయితలే. ప్రాణాలున్న చైతన్యాన్నికాదని జడంలాంటి కాగితాన్ని నమ్ముకొని వాటికోసం కడవలకొద్దీ కన్నీరు పెట్టటం తెలుసుగాని మాన ప్రాణాలున్న తోటి మానవుల్ని రక్షించుకోవటం మీ రచయితలకు చేతకాదు. చివరకు వాళ్ళు శాపగ్రస్తులై ఏ వేశ్యావృత్తికో దారితీస్తే అప్పుడు వాళ్ళ కోసం హుషారుగా కన్నీటి కథలు వ్రాస్తారు. ఇదేగా మీ సాహిత్యం ? ఇదేగా మీ హృదయం. ఇంకా మీకు హృదయం ఉందేమో చెప్పండి, మీ హృదయం ఆనాడే చచ్చిపోయింది.

రా శే :- (బాధగా) "రాజ్యం, ఇంకా నన్ను చంపకు. నిజంగా నా మనసు చచ్చిపోయింది. లక్ష్మిని పొట్టనపెట్టుకున్నాను. ఈ లెటరుతో నా చచ్చిన మనసు బ్రతికింది రాజ్యం. ఎంత అందమైనది నా లక్ష్మి. అన్న అన్న అని నోరుకాచేదికాదు. నేనూ ఒకనాడు

ఆమెను గౌరవంగా నేచూశాను. చిన్నపుడు ఆమె కోరుకునే రేగిపళ్ళు జామపళ్ళు కొనితెచ్చేవాడ్ని. ఒక తండ్రి రక్తం పంచుకొని పుట్టిన వాళ్ళం. ఆపాటి ఇంగిత జ్ఞానం లేకపోయింది, ఈ మహా రచయితకు. ఈనాడు వీడిది రక్తంకాదు, విషం రాజ్యం. వీడు విష సర్పం. ఈనాడు నువు నాకళ్ళు తెరిపించావు. నాలోని విషం కక్కించావు. వాడు ఇంకెందరినో కాటు వెయ్యకుండా మేల్కొలిపావు. నా లక్ష్మి ఏమైందో మరి. వెళ్ళి క్షమాపణ చెప్పుకుని తీసుకొస్తాను. అంతవరకు శాంతిలేదు ఈ రచయితకు. (వెళ్ళిపోతాడు, ఇంతలో బయట కారుఆగిన చప్పుడు అమెరికన్ రచయిత, విలేఖరి ప్రవేశిస్తారు)

అమెరికన్ రచయిత :- గుడ్ మార్నింగ్, గుడ్ మార్నింగ్.

రాజ్యం :- గుడ్ మార్నింగ్.

అ ర :- ఐ వాంట్ టు సీ మిష్టర్ రాజశేఖరం

విలేఖరి :- మేడమ్ వీరు ప్రఖ్యాత అమెరికన్ రచయిత జాన్‌సన్, నేను పత్రికా విలేఖర్ని.

రాజ్యం :- వెరీ గ్లాడ్ టు మీట్ యూ, టేక్ యువర్ సీట్

అ ర :- నమస్కారం ! రాజశేఖరంగారున్నారా ?

రాజ్యం :- లేరే ?

అ ర:- నేను వస్తానని, వారిని ఇంటర్వ్యూ చేస్తానని, రెండు మాసాలక్రితమే ఆయనకు లెటర్ వ్రాశాను. నాకు సమాధానంకూడా వచ్చింది. వారు వ్రాసిన పునర్జన్మ చాలా మంచి నవల.

రాజ్యం :- థ్యాంక్స్, మీరు తెలుగు చాలా చక్కగా మాటాడుతున్నారే.

అ ర :- మేము ఇండియా రావడాని కని అమెరికాలోనే ఇండియా భాషలు కొద్దికొద్దిగా నేర్చుకున్నాము. మీ తెలుగు వాళ్ళు మా దేశంలో చాలామంది ఉన్నారు.

విలేఖరి :- మేము ఇవాళ వస్తామని వారికి తెలుసుగదా ! ప్రైజువచ్చిన మోజులోపడి మమ్మల్ని మరచిపోయారా ? భలే పెద్దమనిషి. ఇప్పుడు ఈ పెద్దమనిషికి ఏం సమాధానం చెపుతారు (ఇంతలో అశ్వత్థామ ప్రవేశం)

అశ్వం :- (విలేఖరితో) వారి బంధువుకు సీరియస్‌గా ఉంటే సడన్‌గా వెళ్ళాల్సి వచ్చింది.

అ ర / విలేఖరి :- అరె పాపం (కాఫీ బాయ్ తెచ్చి కాఫీ ఇస్తాడు)

అ ర :- (కాఫీ చప్పరిస్తూ) ఈ దేశంలో కాఫీ త్రాగి కథలు రాస్తారా ? మాకు ఎట్ లీస్ట్ బీర్ బాటిల్ దగ్గరలేకుండా నోటమాటరాదు. కలం అడుగెయ్యదు.

అశ్వం :- మీ నెక్సటు ప్రోగ్రాం ఏమిటి సార్ ?

అ ర :- ఈ రాత్రి కాకినాడ వెళ్ళిపోవాలి. ఇండియాలో వేశ్యావృత్తిని స్టడీ చెయ్యడానికని ఆరు నెల్లు ప్రోగ్రాం వేసుకొనివచ్చాను. ఇక్కడున్నంత వేశ్యావృత్తి ప్రపంచంలో మరెక్కడా లేదని వరల్డ్ స్టాటిస్టిక్స్ చెపుతున్నాయి. ఇక్కడ ఆడవాళ్ళ శరీరం అమ్ముకొని కుటుంబాలు పోషిస్తారట. ఈజ్ ఇట్ ఎ ఫాక్ట్. ఇక్కడ ప్లెజరీ గరల్స్‌వల్ల ఇండియను ఫారిన్ ఎక్ఛేంజికూడా బాగా దొరుకుతుందట. ఈజ్ ఇట్ ఆల్సో ఎ ఫాక్ట్. ఇక్కడికి వచ్చాన మరొక సంగతికూడా విన్నాను. శేఖరంలాంటి సహృదయ రచయిత తమ పునర్జన్మకు వారి సిస్టర్‌నే ప్లాటుగా తీసుకున్నారని. వారి మిసెస్ కూడా, ఆమాటే వారిలో పదే పదే అంటున్నారనికూడా విన్నాము. మరో విషయం —— వారి చెల్లెలు కాకినాడలో వేశ్యావృత్తిలో ఉన్నదని దానికి వీరే కారణమని కూడా విన్నాను. శేఖరంగారు ఉంటే ఇంటర్వ్యూ పని పూర్తయ్యేది.

అూర :- వేశ్యావృత్తి విషయంలో చాలా ఇన్ఫర్మేషన్ కూడా ఇచ్చేవారు బాడ్ లక్. సమయానికి వారులేరు (లేస్తూ) ఐ యామ్ వెరీగ్రేట్ ఫూల్ టు యు. ఐ విల్ కమ్ ఎగైన్.

అశ్వం :- "థాంక్యూ" (వారు వెళ్ళిపోతారు)

—:o:—

## మూడవ దృశ్యం

(ఆడ గొంతుకలు కొన్ని కలసి శేఖరాన్ని వెంటపడి పిలుస్తున్నట్టుగా వినిపిస్తవి, వాళ్ళనుంచి తప్పించుకొని పారిపోతున్నట్టుగా రాజశేఖరం)

ఆడ గొంతుకలు :- ఇటురండి, ఇటురండి, మా ఇంటికి రండి. ప్లీజ్ స్టెపిన్. ప్లీజ్ స్టెపిన్. హమారే ఘర్ ఆ ఈ ఏ సాట్ మాల్ అచ్చా హై. ఓరాజా, నారాజా, రారాజా, ఈ చల్లనిరేయి నీకోసమే నోయి – కళ్లు జిగేల్ మని పించే సౌందర్యం

రా శే :- (ఆత్రంగా) ఎవరు. మీలో నా లక్ష్మి ఎవరు నేను లక్ష్మి కోసం వచ్చాను.

అడ, మగ గొంతుకలు :- (త్రాగిన స్వరం) నీలక్ష్మి లాంటి అందగత్తెలే ఉన్నారు. లక్ష్మిని మించిన అందగత్తెలే వున్నారు. రండి, రండి. హర్రీ అప్, కమాన్ వై డుయూ ఫియర్ కమ్ నియర్.

రా శే :- నో, నో, లక్ష్మిలాంటి వాళ్లుకాదు. నా లక్ష్మి కావాలి. నా లక్ష్మి కూడా త్రాగుతుందా ?

ఒక గొంతుక స్త్రీ :- (తాగిన స్వరంలో నవ్వుతూ) మావీధి కొచ్చికూడా పతివ్రతలే కావాలా ? పిచ్చివాడా ?

రా శే :- ఏది, నా లక్ష్మి కనపడటంలేదే, లక్ష్మి ! నేను శేఖరాన్ని. నన్నిప్పుడు తక్కువగా అంచనా వేయకు. ఇప్పుడు నేను లక్ష

రూపాయలు సంపాదించిన రచయితను. కంటికి కడివెడు కన్నీరు కార్చగల హృదయమున్న రచయితను, నాకు ఆచరణలేదని, మాన వత్వంలేదని రాజ్యం చెప్పేదంతా అబద్ధం శుద్ధ అబద్ధం. నేను వీ కోసం వచ్చాను. నామాట నమ్ము, ఇంతకీ నువ్వెక్కడా, వీళ్ళల్లో నువ్వెవరు ?

స్త్రీ గొంతుకలు :- రండి, రండి, ముందు మాఇంటికి రండి. లక్ష్మి లేక పోతే ఏం, నేనులేను అంతకంటే అందంగా ఉన్నాను. అంత కంటే వయసులో ఉన్నాను. నన్ను మించిన ప్లెజర్‌గార్ల్ ఈ పేట మొత్తంమీద దొరకదు (తన నెవరో పట్టుకుంటే పెనుగు లాడుతున్నట్టుగా శేఖరం అభినయం)

రా శే :- అబ్బ, వదులు. వదులు, లీవ్ మిప్లీజ్ నీకుగదు చెప్పేది.

స్త్రీ గొంతు :- లక్ష్మి నీకు కావలసింది ఆ చివరిగదిలో ఉండే లక్ష్మిఏనా ? పోలియో బిడ్డ తల్లి లక్ష్మి ? అది ఇంకెక్కడుంది. ఉరిపోసుకుని ఏనాడో చచ్చింది. (నవ్వు)

రా శే :- (ఏడుస్తూ) లేదూ ! నా లక్ష్మి లేదూ ? నా రక్తస్పర్శ. నా చెల్లెలు లేదూ ! మీరు చెప్పేది నిజమేనా ? ఇలా ఎందుకు జరిగింది ?

రా: శే :- అలాజరగటానికి వీల్లేదు, వీల్లేదు. (అరుస్తాడు)

స్త్రీ గొంతుక :- ముమ్మాటికి నిజం, నువ్వూరుకోకపోతే మరొకడొస్తాడు. అబద్ధ మాడాల్సిన పని మాకేముంది.

రా శే :- (బాధగా) ఎంతపని జరిగింది ? ఇలా ఎందుకు జరిగింది ? ? ఎందుకు జరిగింది ? ? ? నా చెల్లెలు కోసం నేనువచ్చాను. చెల్లెలు కోసం వచ్చాను. ఆమెను ఇప్పుడు తీసుకువెళ్ళి రాజ్యానికి ఒప్ప గించాలి. లక్ష్మిని తీసుకువెళ్ళకపోతే రాజ్యం ఊరుకోదు. నన్ను ఇంటికి రానివ్వదు. నేను రాజ్యానికి ఏం సమాధానం చెప్పుకొనేది. ఇలా ఎందుకు జరిగింది, ఎందుకు జరిగింది. (కింద కూలబడ్డ

MEMO...

శబ్దం) లక్ష్మి, నా లక్ష్మి నేను నీకోసం రేగిపళ్ళు తెచ్చాను. జామ పండ్లుతెచ్చాను వాటిని కింద పారబోస్తాడు. (ఇంతలో రాజ్యం ప్రవేశం) వీడికి తగిన శాస్తి జరిగింది, ఈ మహా రచయితకు జాతీయ బహుమతి గ్రహీతకు తగిన శాస్తి జరిగింది. ఇక వీడు కలం పట్టడు. ఇక వీడు కలం పడితే ఒట్టు. (రాజ్యం చేతులు పట్టుకొని) ఇక మనిషిగా ప్రవర్తిస్తాను. మానవత్వం ఆచరిస్తాను. లక్షరూపాయలు ప్రైజు సాధించిన రచయిత, కంటికి ఏక ధారగా ఏడుస్తున్నాడు రాజ్యం. తన చెల్లెలి కోసం ఏడుస్తున్నాడు రాజ్యం, (ఏడుపు గొంతుతో) స్వరంలో ఉన్న నా చెల్లెలు నన్ను క్షమిస్తుందా రాజ్యం, లేదు. లేదు, క్షమించదు. లక్ష్మిని పొట్టన పెట్టుకున్న దోషిని. లక్ష్మి నా కాఠిన్యానికి బలై ఉరిపోసుకు చని పోయింది. అది నిర్దోషి, దోషం అంతా నాది. ఇంతటి మహాపాపి పుట్టడు, పెరగడు రాజ్యం (ఏడుస్తాడు)

రాజ్యం :- (బాధగా) లక్ష్మి చచ్చిపోయిందా ! ఆ .... ! లక్ష్మి చచ్చి పోయిందా ? (ఆశ్చర్యంగా స్తబ్ధురాలవుతుంది.)

— * —

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

BCI

AOUA105B136

BL

## ఇది నిజం:

ఒక యువతిని, నలుగురు వ్యక్తులు త్రాగొచ్చి మానభంగంచేసి సజీవదహనం చేసిన వార్త ఒకనాడు, రమీజాబీ ఉదంతం ఒకనాడు, బాగ్‌పట్ బీహారుల్లో వస్త్రాపహరణ మానభంగాలు మరొకనాడు - ఇది ఈనాటి చరిత్ర. ఈ దేశచరిత్ర తిరగవేసి చూచినా ఇవే వార్తలు - భారత రామాయణాలు, పురాణాలు, కామసూత్రాలు, కౌటిల్యుని అర్థశాస్త్రం, ఖజరాహో, కోణార్క మందిరం అంతటా ఇవే మానభంగాలు, బూతు బొమ్మలు. మనది సామంతరాజుల సమాజంగదా మరి! ధనికులు పేదల మీద, పురుషుడు స్త్రీ మీద పెత్తనం చెయ్యాలిగదా!

ఏ ఇద్దరు మగవాళ్ళు తగాదా పడుతున్నా, ముందుగా 'నీ అమ్మ, నీ ఆలి', బూతులతో ప్రారంభిస్తాడు. అమ్మకు ఆలికి ఆతగాదాతో సంబంధం లేకపోయినా, వాళ్ళు ఈ లోకంలో లేకపోయినా, అమానుషమంతా వాళ్ళ మీదే కక్కుతాడు. ఇది అనాదినుండి వస్తున్నదే. ఎప్పుడో పదివేల సం॥ రాలనాడే ఇంద్రుడు రంభ, ఊర్వశి, మేనకలతో బ్రోతల హౌసు రన్ చేసాడు. మేనకను సప్లయిచేసి, విశ్వామిత్రుని తపస్సు భంగంచేసినా, అహల్యను చెరచినా అతని ఇంద్రాసనానికి భంగంరాలేదు. గోపికాస్త్రీలు జలకమాడుచున్నప్పుడు వాళ్ళ చీరలు ఎత్తుకుపోయినా, ఎనిమిదిమంది భార్యలను కలిగి ఉన్నా శ్రీకృష్ణుడు పరమాత్ము డయ్యాడు. ద్రౌపది వస్త్రాపహరణమే జరిగింది, శూర్పణఖ ముక్కు చెవులే కోసారు. ఇవన్నీ సోషియాలజీ దృష్టిలో అమానుషాలు, సమాజంయొక్క వికృత స్వరూపాలు.

'నరనారీ సమానత్వం' అంటున్న ఈ రోజుల్లోనూ మానభంగాలు, వరకట్నాలకు గురైపోయి స్త్రీ తన అస్తిత్వాన్నే కోల్పోతున్నది. ఎటు చూచినా, పురంధ్రులను సైరంధ్రులుగా మార్చే కీచకులు, స్త్రీలను చెరపట్టే దుశ్శాసనులు. పైగా మంత్రులు మానభంగాలు "నేరంకాదంటు న్నారు". వీటిని తప్పని చెప్పే బృహస్పతే లేడా?

ఈ నాటికల్లోనూ మానభంగం వుంది. అది మదోన్మాదంతో, పదోన్మాదంతో చేసిన మానభంగంకాదు. మనోరథం తీర్చుకొనేటందుకు యౌవ్వనం చేసిన యత్నం ఇది. సైకాలజీ దృష్టిలో ఇది 'న్యాయం' అని మనస్సులు మారిననాడే మానవత్వం మనగల్గుతుందని చెప్పే 'నిజం' ఈ నాటికలు.

— దోరా

## మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిరక్షణాపద్ధతి

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA105B136 |
| పుస్తకం పేరు | ఇది నిజం |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | [illegible] |
| వెనుక అట్ట | [illegible] |
| మొత్తం పేజీలు | [illegible] |
| పెద్ద సైజు పేజీలు | [illegible] |
| ఖాళీ పేజీలు | [illegible] |
| లేని పేజీలు | [illegible] |
| తయారు చేసినది | Kethura |
| పేజీలు విడదీసినది | Kethura |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |